అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 23 ఫిబ్రవరి 2023

చిన్నారి ప్రదీప్‌కు నివాళి

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్లలోని పినాకిల్ స్కూల్ లో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో కుక్కల కాటుకు బలైన చిన్నారని ప్రదీప్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్,అమరవరపు అబ్రహం, కర్రీ సతీష్‌రెడ్డి,తకెళ్ల నాగార్జున, పినాకిల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్‌కె.మదార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు నట్టల మందు పంపిణీ

నవతెలంగాణ-మునగాల



మండలకేంద్రంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు ఉచితంగా నట్టల మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలో 600 గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల మందు తాగించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, పాడిరైతులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజారోహణం



- రెండవ రోజుకు చేరుకున్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. అంతకుముందు ఆలయంలో అగ్ని ప్రతిష్ఠ నిర్వహించి పంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం యాజ్ఞాచార్యుల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు ఉప ప్రధాన అర్చకులు అర్చక బృందంతో ధ్వజారోహణం వేడుక చేపట్టారు. వేద స్వరూపుడైన గరుత్మంతుని చిత్రం తెల్లని వస్త్రంపై చిత్రించి మంత్రపూర్వకంగా వేడుకుంటూ ధ్వజపటమును ధ్వజస్తంభానికి అలంకరించి బ్రహ్మోత్సవాలకు సకల కోటిని ప్రాణకోటిని రావాలని ఆహ్వానిస్తూ నిర్వహించే వైదిక ప్రక్రియ ధ్వజరోహణమని అర్చకులు తెలిపారు .ఉత్సవాలలో భాగంగా సాయంత్రం నిత్య ఆరాధన అనంతరం బేరి పూజ ,దేవతాహ్వానం చేపట్టారు.ఈ వేడుకల్లో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ,ఈఓ ఎన్.గీత ,ఉపకార్య నిర్వహణ అధికారి భాస్కర్ ,సహాయ కార్య నిర్వహణ అధికారి ,పర్యవేక్షకులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



బ్రహ్మోత్సవాల భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కొండపైన బస్టాండ్ వద్ద కొండ కింద కల్యాణ కట్ట వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు వంశీకృష్ణ హరీష్ నేతృత్వంలో ఈ శిబిరం నడిచింది.

ఎండుతున్న పొలాలు

- వేళాపాలలేని విద్యుత్ కోతలు
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-పెద్దవూర



ఓ వైపు వేసవి తలపించేలా ఎండలు మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలకు, రైతులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. 24 గంటల విద్యుత్ సరఫరా అని ప్రభుత్వం చెబుతున్నా గంటల కొద్దీ కోతలు విధిస్తున్నారు. నీరందక వరి, మిర్చి, వేరుశనగ పంటలు ఎండిపోతుండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నెల రోజుల నుంచి కరెంట్ కోతలు అధికంగా ఉన్నా డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా చేయడం లేదు. విద్యుత్ కోతలను నిరసిస్తూ 10 రోజుల క్రితం పులిచర్ల సబ్ స్టేషన్ ముందు రైతులు ధర్నాలు చేపట్టారు. వేల రూపాయలు పెట్టుబడి బోర్లు, బావుల కింద పత్తి, మిర్చి, వరిసాగు చేపట్టారు. బోర్లలో నీళ్లు ఉన్నా విద్యుత్ కోతల కారణంగా రైతుల ఆశలు అడియాసలయ్యాయి. ఎండలు పెరగడంతో రోజూ తడి పెట్టాల్సి ఉంటుందని రైతులు అంటున్నారు. వచ్చి పోయే కరెంట్‌తో నీరు పెట్టిన దానికే పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటలు, గ్రామాల్లో ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఆ వేళల్లో కూడా పలుసార్లు ట్రిప్ కావడంతో గంటల తరబడి అప్రకటిత కోతలు విధిస్తున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పొలాల్లో నీరు పారక పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో అధికారులు అమలు చేయడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దవూర మండలం లో 18 క్లస్టర్ల పరిదిలో13,126 ఎకరాల్లో వరి, 838ఎకరాల్లోమిర్చి,259 ఎకరాల్లో వేరుశెనగ పంటలురైతులు సాగుచేశారు. విపరీతమైన విద్యుత్ కోతలతో కళ్లముందే పంటలు ఎండి పోతుండడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు మండలంలోని పాల్తీతాండలో 130 ఎకరాల్లో ఎకరం నుంచి నాలుగు ఎకారాల లోపు 70మందిరైతులు సాగుచేశారు. కరెంటు కోతలతోతండాకు చెందిన పాల్తీ చందర్ 4ఎకరాలు,పాల్తీ సూర్యనాయక్ 3ఎకరాలు,పాల్తీచంధ్యానాయక్ 4 ఎకరాలు, పాల్తీ శ్రీనునాయక్ ఎకరం ఇంకా అనేక మంది రైతులు పొలాలు పగుళ్ల బారి ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు ఇలానే వస్తే లక్షల రూపాయల తో సాగు చేసిన పంట పొలాలు మొత్తం ఎండి పోయేప్రమాదం ఉందని కరెంట్ గతంలో ఇచ్చిన సమయాలు ప్రకారం సరఫరా చేయాలని కోరుతున్నారు.

సాగుచేసిన మూధుఏకరాలు ఎండుతుంది
పాల్తీ సూర్యా నాయక్ -పాల్తీ తండా



మూడెకరాలు పొలం సాగు చేశాను వెలపాలా లేని కరెంటు కోతలతో వరి పంట మొత్తం నెర్రెలు బారింది ఇప్పటివరకు 50 వేలు ఖర్చు అయిందికళ్లముందే ఎండిపోతుంటే బాధపడడం తప్ప ఏమిచేయలేని స్థితిలో ఉన్నామురైతులకు ఇబ్బంది కలుగ కుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

గతంలో పాత పద్ధతిలోనే కరెంటు సరఫరా
చేయాలి..పాల్తీ చంధ్యానాయక్ పాల్తీ తండ



నాలుగు ఎకరాలు వరి సాగుచేస్తే కరెంటు కోతలతో బోర్లు నడక మొత్తం పొలం ఎండిపో తుంది లక్షల రూపాయలతో పొలం సాగుచేస్తే ఎండిపోతుంటే ఏమి చేయాలోఅర్థం కావడం లేదు ఇప్పటికైనా పాత పద్దతిలో విద్యుత్ సరఫరా చేసి ఆదుకోవాలి.

ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉంది

- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, వారి సంక్షేమానికి కృషి చేస్తుందని గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.బుధవారం పట్టణపరిధిలోని రామస్వామి గట్టు వద్ద రూ. 1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన బంజారా భవన ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు.హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం మన అందరిపైనా ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా ఉన్న గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దేశంలో 15 కోట్ల మంది గిరిజనులు ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంతు సేవాలాల్ భవనం హైదరాబాదులో నిర్మించిందని అదేవిధంగా ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం నిర్మించాలని కోరారు.గిరిజన భాషను అధికార భాషగా చేయాలన్నారు. కేంద్రబడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి అతి తక్కువ నిధులు కేటాయించారని, ఈ నిధులను శాతం మూడు రేట్లు పెంచాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 38 బంజారాభవన్‌లు నిర్మించామన్నారు.పోడు భూముల సమస్య త్వరలో పరిష్కారమవుతదన్నారు.కాంగ్రెస్, బీజేపీలు మాయమాటలతో కాలమెళ్లదీస్తున్నాయని ఆరోపించారు.ఆ పార్టీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. హుజూర్‌నగర్‌లో గిరిజన పాఠశాలకు పక్కా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.అదేవిధంగా గిరిజన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేస్తామన్నారు.మట్టపల్లి వద్ద గిరిజన సత్రానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ గోదావరి కృష్ణా జలాలతో నల్లగొండలో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాలలో అత్యధికంగా సీసీ రోడ్లు నిర్మించామన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు వేశామన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి రవి,వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, అన్ని మండలాల ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మఠంపల్లి ఎంపీపీ పార్వతీ కొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, కొప్పులసైదిరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ములకలపల్లి రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం అఖిలభారత 10వ మహాసభలు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో హౌరా పట్టణంలో ఈ నెల 15 నుండి 18 వరకు జరిగాయి. ఈ మహాసభలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న ములకలపల్లి రాములు జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం తెచ్చేందుకు పోరాట నిర్వహిస్తామని తెలిపారు.దేశవ్యాప్తంగా నూటికి 70శాతం ఉన్న వ్యవసాయ కార్మికులు కడు పేదరికం అనుభవిస్తున్నారని, పేదరిక నిర్మూలనలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు ఇస్తూ పేదలను మరింత పేదలుగా దిగదారుస్తున్నారన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని మోడీ సర్కారు బలహీనపరుస్తు బడ్జెట్‌లో కుదిస్తుందన్నారు.రానున్న కాలంలో పేదల మధ్య చిచ్చుపెట్టే మతరాజకీయాలకు వ్యతిరేకంగా కూలి ,భూమి ఉపాధి చట్ట రక్షణకోసం జరిగే పోరాటంలో వ్యవసాయ కార్మికులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు భూస్వాములు. పెట్టుబడుదారులు, కార్పొరేట్ సంస్థలు ఆక్రమించుకొని అనుభవిస్తున్నాయని అట్టి భూమిని వెలికి తీసి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.భూ పంపిణీ పేదరిక నిర్మూలకు సరైన మార్గమని పేర్కొన్నారు.అందుకు పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

శాసన మండలీ డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్‌కు సన్మానం



నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండ ప్రకాశ్‌నుముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ నుండి వరంగల్ వెళ్తూ పట్టణంలో కొద్దిసేపు ఆగారు. ముదిరాజ్ సంఘం సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పల్లెపాటి బాలయ్య ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ , ఆలేరు మత్స్యశాఖ అధ్యక్షులు కొంచెం ఆంజనేయులు, చింతకాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వాముల మందామని పురపాలక సంఘం మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు అన్నారు. పురపాలక సంఘంలో బుధవారం పీఏసీఎస్ డైరెక్టర్ బీస కృష్ణంరాజుతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జల్లి నరసింహులు, పాషికంటి శ్రీనివాస్, దాసి సంతోష, జూకంటి ఉపలయ్య, పత్తి వెంకటేష్, చిమ్మి శివమలు, గంధ మల్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బాడవతండాలో బుధవారం సర్పంచ్ ధరావత్ గోవిందునాయక్ సీసీరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజీఎస్ నిధుల ద్వారా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సీసీరోడ్డు నిర్మాణపనులు చేపట్టామన్నారు. తండాలో తాగునీరు,మురుగు కాలువలు,విద్యుత్ వంటి మౌలికమైన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలునాయక్, కార్యదర్శి నాగిరెడ్డి, బుజ్జి, సైదా, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాదరూరల్



పట్టణంలో ఈ నెల 25న శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని నాగిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని రామలక్ష్మీపురం గ్రామంలో మెగాజాబ్‌మేళా కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని ఈనెల 25వ తేదీన జరిగే జాబ్‌మేళాకు కచ్చితంగా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సుధాకర్‌రెడ్డి, మణికంఠ పాల్గొన్నారు.

వ్యవసాయంలో ప్రధాన పాత్ర మూగ జీవాలదే

- ఎమ్మెల్యే నోముల భగత్, మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర పోషించేది మూగ జీవాలేనని ఎమ్మెల్యే నోముల భగత్, మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నారమ్మగూడెం గ్రామంలో మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పాడి పరిశ్రమ ఏర్పాటు ద్వారా ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన అనేక కార్యక్రమాను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూగ జీవాలకు పరీక్షలూ చేపించి వైద్యుల సూచనల మేరకు మందులను మూగ జీవాలకు అందించాలని పేర్కొన్నారు. ఆనంతరం గ్రామంలో ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, వైస్ ఎంపీపీ బైరెడ్డి వేంకట రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, సర్పంచ్ కొండా కృష్ణవేణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, మండల రైతు సంఘం అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు పెదమా యాదయ్యా, బొల్లం రవి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ వైఎన్ కాలేజ్ నర్సాపూర్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్‌లో మార్చి 3 నుంచి 9 వరకు 2023 వరకు నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి సంబంధించిన నల్లగొండలోని ఎంజీయూ పరిధిలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపిక ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో బుధవారం ఎంజీ యూనివర్సిటీలో ఎంపిక చేశారు. ఈ ఎంపికలో కళలు హిందీ, తెలుగు భాషా పరిజ్ఞానం కమ్యూనికేషన్ స్కిల్స్ ఆధారంగా ఎంపిక జరిగినట్టు కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల తెలియజేశారు. కే శ్రీకాంత్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఎంజీయూ, జీ. విశాఖ కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడ, ఎం. సాయి శ్రీజ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల సూర్యాపేట ఆర్ సుష్మ , తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల సూర్యాపేట ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న సమైక్యత శిబిరానికి ప్రాతినిధ్యం వహించనున్నట్లు కోఆర్డినేటర్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు ఉపకులపతి ఆచార్య సొల్లేటి గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. జరగనున్న సమైక్యత శిబిరంలో మన ప్రతిభ చాటి విశ్వవిద్యాలయానికి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక ,నరేష్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన త్రివేణి కళాశాల విద్యార్థులు

- వాగ్దేవి విద్యాసంస్థల చైర్మెన్ బాణాల వసంత వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాదరూరల్



త్రివేణి కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటారని వాగ్దేవి విద్యాసంస్థల చైర్మెన్ బానాల వసంత వెంకటరెడ్డి అన్నారు. బుధవారం త్రివేణి డిగ్రీ కాలేజీలో చదివే విద్యార్థులు శ్రీలక్ష్మి, సంజన ఇటీవల మధ్యప్రదేశ్ లో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమమైన ప్రతిభా కనబరిచినందుకు వారిని, శాలువా,పూలబొకేతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకె పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి ఉన్నత విద్యను అభ్యసిస్తూనే జాతీయస్థాయిలో మహిళా కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన శ్రీలక్ష్మిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో క్రీడారంగంలో అత్యుత్తమ స్థాయికి చేరుకునేందుకు కళాశాల ఎప్పుడు తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ద్రోణాచార్య అకాడమీ కోచ్ వేణుగోపాల్‌ను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో త్రివేణి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, ఇన్‌చార్జి శివశంకర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



● ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి

నయనం ప్రధానం అనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగపరుచుకోవాలని స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దాసరిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పేదలకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనంతలక్ష్మి రవీందర్‌రెడ్డి, క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, చిన్ననారాయణపురం సర్పంచ్ కొత్త నర్సింహా, సైదిరెడ్డి, వార్డ్ మెంబర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను బకాయిలు సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఇంటి పన్ను బకాయిలు సకాలంలో చెల్లించాలని ఇంటి పన్నుల వసూళ్ల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి రామేశ్వర్ కోరారు. చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బిల్ కలెక్టర్‌లతో ఇంటి పన్నుల వసూళ్ల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి రామేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2022- 23 ఆర్థిక సంవత్సరం ఇంటి పనులు బకాయిలు, నల్ల బకాయిలు షాప్ లైసెన్సులు సంపూర్ణంగా వసూలు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. బకాయిలు చెల్లించని ఇంటి యజమానుల పై మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మెప్మా విభాగం ఏడీఎంసీ ఎన్ సరిత, ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, మేనేజర్ నుజ్జత్ ఫాతిమా , జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, బిల్ కలెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పది'కి... పక్కా ప్రణాళిక...!

● ఏప్రిల్ 3 నుంచి 11 వరకు వార్షిక పరీక్షలు ● మెరుగైన ఫలితాలే లక్ష్యంగా చర్యలు... ● 29 లక్షల తో 34 రోజుల అల్పాహారం

● వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ● జిల్లాలో పది పరీక్షలు రాయనున్న 11,078 మంది విద్యార్థులు

నవతెలంగాణ- నల్లగొండ

విద్యార్థి దశలో పదో తరగతి అత్యంత కీలకం. ఉన్నతవిద్యకు ఇదే పునాది వంటిది. అలాంటి పదో తరగతి పరీక్షలకు మరో 38 రోజుల సమయం మాత్రమే ఉంది. జిల్లాలో ఈ ఏడాది పదో తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ అధికారులు నవంబర్ నుంచే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ పాఠశాలల వారీగా మెరుగైన ఫలితాల కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం తరగతులు నవంబర్ 10 నుండి ప్రత్యక్ష ప్రారంభమయ్యాయి. అన్ని పాఠశాలల్లో ఇప్పటికే 100శాతం సిలబస్ పూర్తి చేసి రివిజన్ రోజు, వారాంతపు పరీక్షలతో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. పాఠశాలల వారీగా ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఉదయం సాయంత్రం అల్పాహారం...

జిల్లాలోని 559 పాఠశాలల్లో చదువుతున్న 13,224 మందివిద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఒక్కో విద్యార్థికి 15 రూపాయల చొప్పున 29 లక్షల 9,550 రూపాయల వ్యయంతో 34 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి అర్ధ ఆకలితో వచ్చే పదవ విద్యార్థులకు రోజు రెండు తరగతి పూటలా అల్పహారాన్ని అందిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టులో మెరుగుపరిచేందుకు ఈ నెల 22 నుంచి మొదటి విడత, 14 మార్చి నుంచి రెండోవ విడత ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నారు. ఫలితాల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలపాలని ఇప్పటికే జిల్లా విద్యాధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నిర్దేశించిన కార్యకలాపాలు సక్రమంగా నిర్వహిస్తున్నారా? లేదా.. పది పరీక్షలకు విద్యార్థులు ఏ స్థాయిలో సన్నద్ధమయ్యారు.. పాఠశాలల్లో ఉపాధ్యాయులు తీసుకున్న చర్యలు తదితర అంశాలను జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర స్థాయి ప్రత్యేక బృందాలు పరిశీలించి, పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిర్వహించేలా సూచనలు సలహాలను అందిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే పూర్తిచేసిన సమ్మెటివ్ 1 పరీక్షల ఫలితాలతో పాటు 4 వారాంతపు పరీక్షల నివేదికను తెప్పించుకున్నారు. వీటి ఆధారంగా పాఠశాలల వారీగా ప్రణాళిలు రూపొందించి మెరుగైన ఫలితాలే లక్ష్యంగా జిల్లా విద్య అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పాఠశాలల్లో ఇప్పటికే దాదాపు 100శాతం సిలబస్ పూర్తి చేశారు. పాఠశాలల్లో రివిజన్ నిర్వహిస్తూ విద్యార్థుల్ని పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. మార్చి 31 వరకూ నిర్వహించే ప్రత్యేక తరగతులతో పాటు ప్రతిరోజు ఒక సబ్జెక్టుపై ఉదయం ప్రత్యేక తరగతులు, అదే రోజు సాయంత్రం పరీక్షలు నవంబర్ 10 నుండే పాఠశాలల్లో కసరత్తు ప్రారంభమైంది. సబ్జెక్టులవారీగా ప్రతిరోజూ నిర్వహించే రోజువారీ పరీక్షలకు జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం నుండి అన్ని సబ్జెక్టుల నిష్ణాతులైన ఉపాధ్యాయులతో రూపొందించిన ప్రశ్నపత్రాలతో పాటు ఎస్సీఆర్టి రూపొందించి ప్రణాళిక మరియు అభ్యసన దీపికలను ఇదివరకే పాఠశాలలకు పంపిణీ చేసారు. తెలంగాణ ప్రభుత్వం పరీక్ష విధానంలో సంస్కరణలు తీసుకువచ్చింది. 9, 10 తరగతి పరీక్షల్లో ఆరు పేపర్ల పరీక్ష విధానాన్నిముందుకుతీసుకువచ్చింది.



విద్యా విధానంలో సంస్కరణలో భాగంగా 9, 10వ తరగతి పరీక్ష విధానంలో విద్యాశాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సంస్కరణలు 2022-23 నుంచి అమలులోకి రానున్నాయి. ఒక్కో సబ్జెక్టులో 80 మార్కులతో పరీక్ష విధానం ఉంటుంది. ఫార్మేటివ్ అసెస్మెంట్ కు 20 మార్కులు ఇవ్వనున్నారు. ఫిజిక్స్, బయాలజీకి సగం సగం మార్కులు ఉంటాయని విద్యాధికారులు పేర్కొన్నారు. పరీక్షల మార్పులపై అవగాహన గత ఏడాది నుంచి ఒక్కో సబ్జెక్టుకు ఒక పరీక్ష ఆరు రోజుల పాటు జరిగే పరీక్ష విధానంలో వచ్చిన మార్పులపై ఇప్పటికే పాఠశాల సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులువివరించారు. సమ్మెటివ్-1 లో సాధించినఆధారంగా గ్రేడింగ్ చేయడానికి సన్నద్ధమౌతున్నారు. విద్యార్థుల్లో లెర్నింగ్, రైటింగ్ స్కిల్స్ మరింత పెంపొందించేలా మార్గదర్శకాలు జారీ చేయనున్నారు.

పరీక్షలు రాయనున్న 13,224మంది విద్యార్థులు...

నల్లగొండ జిల్లాలోని వివిధ పాఠశాలలో చదువుతున్న 13,224 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు. నల్లగొండ జిల్లాలో 229 ప్రభుత్వ జిల్లా పరిషత్, 237 ఎయిడెడ్ పాఠశాలల్లో 7156 మంది విద్యార్థులు, తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాలు, కేంద్రీయ విద్యాలయం, నవోదయ, పాఠశాలలో 5,883 విద్యార్థులు 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 13,224మందిపాఠశాల స్థాయిలో వివిధ పరీక్షల్లో వచ్చిన మార్కులు,చదువులో విద్యార్థులపై ప్రత్యేకంగా ఉపాధ్యాయులు దృష్టి సారించేలాహాజరుకానున్నారు. ఈ క్రమంలో వెనుకబడిన అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు వార్షికపరీక్షలు జరగనున్నాయి.

పదోతరగతి పరీక్షలపైనే దృష్టి....

బొల్లారం బిక్షపతి (జిల్లా విద్యాశాఖ అధికారి)



2022-23 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఈ ఏడాది మెరుగైన ఫలితాల సాధనం కోసం కృషి చేస్తున్నాం. పదో తరగతి పరీక్షలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయలు, సబ్జెక్టు టీచర్ల సమష్ట కృషితో ముందుకువెళ్తున్నాం. మార్చి 31 వరకూ విజ క్లాసులు, ప్రత్యేక క్లాసులు ఏర్పాటుకు ఎస్సీఆర్టీ తరగతి అమలుపరుస్తున్నాం. ప్రత్యేకతరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశాం. సమయాన్ని వృధా చేయకుండా, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి.

10/10 జీపీఏ సాధిస్తా...

నిహారిక (పదవ తరగతి విద్యార్థి, ఇంగ్లీష్ మీడియం)



నల్లగొండ పట్టణంలోని మాధవ నగర్ జెపిఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాను. మా పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకంలో రానున్న పదో తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించాలని పట్టుదల లక్ష్యంతో ప్రతిరోజు ప్రణాళికతోచదువుతున్నాను. సబ్జెక్టులవారిగామాకువచ్చేసందేహాలను ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, ఒత్తిడికి గురి కాకుండా 10 పరీక్షలకు మా ఉపాధ్యాయులు మమ్మల్ని సిద్ధం చేస్తున్నారు.

ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న...

అనిల్ కుమార్ (పదవ తరగతి విద్యార్థి, తెలుగు మీడియం)



జేబీఎస్ ప్రతిరోజు పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నాను. సబ్జెక్టుల ఉపాధ్యాయులు నివృత్తి చేస్తున్నారు. పరీక్షలు అంటే భయపడకుండా సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఆకలితో వస్తున్న మాకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించడం సంతోషంగా ఉంది.

ప్రతి విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ...

ఆర్.ధర్మానాయక్ (పాఠశాల ప్రధానోపాధ్యాయులు)



ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అధిక శాతం విద్యార్థినీలు 10 జీపీ ఏకి 10 శాతం జీపీఏ సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. మా పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 25 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ సహకారంతో 25 మంది విద్యార్థులకు అల్పాహారాన్ని రెండు పూటలా అందిస్తున్నాం. చదువులో ముందున్న విద్యార్థినిలతో పాటు వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, విద్యాబోధన సాగిస్తున్నాం. గత సంవత్సరం తమ పాఠశాల నుంచి విద్యార్థినిలు 9.8 జీపీఏ సాధించారు. ఈ సారి 100శాతం ఉత్తీర్ణతతో పాటు అధిక శాతం మంది 10/10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం.

సామాజిక తనిఖీ పెండింగ్ పేరాలను వెంటనే పరిష్కరించాలి

● రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా



నవతెలంగాణ- భువనగిరి రూరల్/నల్లగొండకలెక్టరేట్

సామాజిక తనిఖీ పెండింగ్ పేరాలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. బుధవారం ఆయన రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనుల్లో సోషల్ ఆడిట్ పారదర్శకంగా నిర్వహించి, పెండింగులు లేకుండా చూడాలని, స్త్రీనిధి, సెర్ప్ బ్యాంకు లింకేజీలను ఈ ఆర్థిక సంవత్సరములో లక్ష్యాలు పూర్తి చేయాలని కోరారు. నాన్ పేమెంట్ కేసులు (ఎన్ పీ ఏ) లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. వెంకటేశ్వర్లు, అడిషనల్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన పనులలో సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలకు సంబంధించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలు, స్త్రీనిధి రుణాల రికవరీపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ హనుమంతరావు హైదరాబాద్ నుండి వీసీలో పాల్గొనగా, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి కాళిందిని తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఎస్పీ కే.అపూర్వ రావు

నవతెలంగాణ-నల్లగొండ



సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కే. అపూర్వరావు తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీకి ఆసరగా చేసుకొని సులువుగా డబ్బులు సంపాదించాలనే సైబర్ నేరగాళ్ల సంఖ్య పెరుగుతుందన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, మెసేజ్‌లు క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారని పేర్కొన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్‌లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ డేటా మొత్తం వాళ్ళ అధీనంలోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని చెప్పారు. లేని పక్షంలో హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ 155260 కి కాల్ చేసి తెలపాలని సూచించారు.

27, 28న కేవీపీఎస్ రాష్ట్ర సమావేశాలు

● కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ

ఈనెల 27, 28 తేదీలలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాలు జనగామలో జరుగుతున్నాయని, ఈ సందర్భంగా మనువాదం రాజ్యాంగం అనే అంశంపై రాష్ట్రస్థాయి సెమినారు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఖాసిం, రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టం ముందు అందరూ సమానులేనని తెలియజేస్తున్నా పరిస్థితి ఉంది. భారత రాజ్యాంగాన్ని మార్చుటకు అనేక కుట్రలకు పాల్పడుతున్న మత ఉన్మాద ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మనిషిని మనిషిగా చూడని పచ్చి ఫాసిస్ట్ వాద మను స్మృతినీ ప్రవేశపెట్టాలని చూస్తున్నారని తెలిపారు. మనుధర్మ శాస్త్రం ప్రాచీన భారత రాజ్యాంగం అనే దానిపైన రాష్ట్రస్థాయిలో సభలు సమావేశాలు పెట్టే నీచమైన సంస్కృతిని తెరపైకి తేవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విధానాలకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారిని సమాజము నుండి తరిమివేయాలని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో జరిగే మహనీయుల జయంతుల సందర్భంగా పూలే, అంబేద్కర్ జాతరలు నిర్వహించుటకు ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత



లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ కేకే జయరాజన్ అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు బుధవారం పట్టణంలో పర్యావరణ పరిరక్షణపై అందరికీ అవగాహన ఏర్పడేటట్లు ర్యాలీ నిర్వహించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పర్యావరణంగా పరిగణిస్తూ దానిని ఎలా కాపాడుకోవాలో తెలిసేటట్లు నినాదాలిస్తూ పట్టణంలో ప్రధాన రోడ్ల గుండా ర్యాలీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించమని, మొక్కలను పెంచాలని, విద్యుత్ పరమైన, ఎలక్ట్రానిక్ పరమైన వృథా వస్తువులను నివారించాలని తదితర పర్యావరణ పరిరక్షణ విషయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భోధనా సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల లబ్ధిదారుల సర్వే



నవతెలంగాణ-పెద్దవూర

కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దవూర మండలంలోని ఉమ్మడి చలకుర్తి పంచాయతీలోని పలు ఇటుక బట్టీలలో పనిచెస్తున్న లబ్ధిదారుల సర్వేను చలకుర్తి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం, అంగన్‌వాడీ టీచర్ శారద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసియాబేగం మాట్లాడుతూ ఈ ఇటుక బట్టీలలో గద్వాల్ నెల్లూరు, రెంటచింతల, ఒరిస్సా ప్రాంతాల నుంచి బడి బయట పిల్లలను, ప్రీస్కూల్ పిల్లలను, గర్భిణీ, బాలింతలను 44 మందిని గుర్తించామని, వారి పేర్లు అంగన్వాడీ టీచర్ శారదాతో నమోదు చేయించామని తెలిపారు. వారందరికీ అంగన్వాడీ కేంద్రం ద్వారా ఇచ్చే పౌష్టికాహారం, ఫ్రీ స్కూల్ విద్య, న్యూట్రిషన్ అండ్ హెల్త్ డే గురించి వివరించామని చెప్పారు. అంగన్వాడి స్కూల్ నుండి పౌష్టికాహారం ద్వారా అందే పోషకాలు గురించి వారికి తెలియజేశామని, బట్టీల యజమానులకు వారికి అందజేయాల్సిన సదుపాయాల గురించి చెప్పినట్టు తెలిపారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల



ప్రభుత్వ వసతి గృహాలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దామరచర్ల తహశీల్దార్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదన్నారు. వసతి గృహాలు నడుపుతున్న హాస్టల్ అధికారులు అప్పుల పాలై అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. తక్షణమే నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో వుండే విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, నాయకులు అనద్, రవి, అజయ్ కుమార్, రాహుల్, విష్ణు, రంగ, మౌనిక, అంజలి భాగ్యలక్ష్మి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మైత్రి కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గ్రామాలలో మైత్రి కేంద్రాల ఏర్పాటు కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా పశుసంవర్ధన శాఖ కార్యనిర్వాహన అధికారి పీ.శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లాలో దేవరకొండ మండలంలోని మడమడక, మునుగోడు మండలంలోని చీకటిమామిడి, చిట్యాల మండలంలోని ఆరెగూడెం, శాలిగౌరారం మండలంలోని రామానుజాపురం, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి. సూర్యాపేట జిల్లాకు సంబంధించి అర్వపల్లి మండలం తిమ్మాపూర్, హుజూర్‌నగర్ మండలం కరక్కాయల గూడెం, యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి రాజుపేట మండలం పాములకుంట, ఆత్మకూరు మండలం సింగారం గ్రామం, వలిగొండ మండలం పొద్దుటూరు, గురునాథపల్లి గ్రామాలలో మైత్రి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థికి కృత్రిమ గర్భధారణ యందు శిక్షణ ఇప్పించి సామాగ్రిస్తారని గ్రామాలలో రైతుల పాడి పశువులకు కృత్రిమ గర్భాధారణ చేయవలసి ఉంటుందని, ఎటువంటి జీతభత్యాలు ఉండవని ఇది స్వయం ఉపాధి కార్యక్రమని తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి పాస్ అయి 18 నుండి 35వ సంవత్సర లోపు వయసు కలిగి ఉండాలని ఫోటోతో కూడిన స్థానిక నివాస ధృవీకరణ పత్రం కలిగి ఉండి సంబంధిత గ్రామ సమీపంలోని అభ్యర్థులు మాత్రమే మార్చి 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కార్య నిర్వహణ అధికారి కేంద్రీకృత వీర్య సేకరణ కేంద్రం, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం పానగల్ రోడ్డు నల్గొండ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



పెయింటర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

రోడ్డు ప్రమాదంలో మరణించిన పెయింటర్ విజయ కుటుంబానికి మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అతని కుటుంబానికి. 6 వేల రూపాయలు, 100 కిలోల బియ్యం బుధవారం అందజేశారు. కార్మికులు ఆపదలో ఉంటే వారి కుటుంబాలను ఆదుకుంటామని ఆ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బీఎం నాయుడు తెలిపారు. విజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగులు మీరా, వలపట్ల సురేందర్, కార్యదర్శి ఎస్కే సైదులునాయక్, సాయి, కోశాధికారి బుజ్జిబాబు, ఉపాధ్యక్షులు అంకిపాక నాగరాజు, కోటి, ఎండీ గౌస్, ప్రసాదు, కురుమేటి సోములు, గని కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

నార్కట్‌పల్లి సీఐ కే.శివరామిరెడ్డి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని ముందస్తుగానే ఎంచుకొని లక్ష్యాన్ని చేరుకునే విధంగా ఇష్టపడి చదవాలని నార్కట్‌పల్లి సీఐ కే.శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు గణితం మార్గదర్శకం సూచిక పాఠ్యపుస్తకాలను వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి తన లక్ష్యసాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రణాళిక ప్రకారం చదువును కొనసాగిస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పాండురంగారావు విద్యార్థుల అభ్యున్నతి కోసం ఉచితంగా గణితం బోధనాభ్యాసం మార్గదర్శిని వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ బోడిగే రామకృష్ణగౌడ్, ఆ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సంధ్య, దాత పాండురంగారావు, సీపీఐ రాష్ట్ర నాయకులు లొడంగి శ్రవణ్‌కుమార్, ఉపాధ్యాయులు ముల్క లక్ష్మీ, వైద్యం శ్రీనివాస్, ఏఎస్ఐలు నరసింహారెడ్డి, సర్ఫరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల విచారణ ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తుల విచారణను బుధవారం నుండి ప్రారంభించినట్లు నల్లగొండ ఆర్డీవో జయచంద్రరెడ్డి తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో సంబంధితశాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కూడా త్వరలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని, అందు కోసం 12 ఎంక్వైరీ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దరఖాస్తులు వార్డుల వారీగా ఎక్కువ మొత్తంలో వస్తున్నాయని గమనించి ఒక్క వార్డుకు రెండు ఎంక్వయిరీ టీంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బుధవారం 2,580 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి సంబంధిత కాంట్రాక్టర్‌లు, అధికారులకు సూచించారు. పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో నిర్మిస్తున్న డ్రయినేజీ పనులను కమిషనర్, సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెయిన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని, అదేవిధంగా కల్వర్ట్, లింకు రోడ్లను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కాకుండా చూడాలన్నారు. అనంతరం గొల్లగూడ సమీపంలోని పెద్ద బండ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో అడ్డుగా వస్తున్న పైప్ లైన్లకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, టీపీఎస్ శివ, జేపీఓ ఖాదర్, ఎస్సై శంకర్ తదితరులు పాల్గొన్నారు.



విధిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలి

మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి బుధవారం మిర్యాలగూడ రోడ్డులోని డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన డబల్ బెడ్ రూమ్ దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ ఉన్నా మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుడు వచ్చిన వెంటనే దరఖాస్తుని పరిశీలించి దరఖాస్తుదారుని పేరుని రిజిస్టర్‌లో నమోదు చేసి అనంతరం దరఖాస్తుదారునికి రసీదు అందివ్వాలని ఆదేశించారు. దరఖాస్తుదారుడు అందించిన దరఖాస్తు, రిజిస్టర్‌లో నమోదు చేసిన నెంబరు, దరఖాస్తుదారునికి ఇచ్చే రసీదులో నెంబరు ఒకటే ఉండే విధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.

గోదాంలో అగ్నిప్రమాదం

● 5.65లక్షల గోనె సంచులు దగ్ధం, 3.55 కోట్లు నష్టం



నవతెలంగాణ-కేతపల్లి

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని ఇప్పలగూడ గ్రామ శివారులో మార్కెట్‌శాఖ గోదాంలో బుధవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 1130 బేళ్ల గోనె సంచులు ఖాళీ బూడిదైపోయాయి. ఒక బేళలో 500 గోనె సంచులు ఉంటాయి. గోనెసంచుల విలువ రూ.3.5 6 కోట్ల వరకు ఉంటుందని పౌరసరఫల శాఖ అధికారులు అంచనా వేశారు. ఇప్పలగూడ గ్రామ శివారులో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గోదామును సివిల్ సప్లై వారికి అద్దెకు ఇచ్చారు. మార్కెటింగ్‌శాఖ వారికి సివిల్ సప్లై వారు నెలకు 98 వేల రూపాయలు అద్దె చెల్లిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం గోదాంలో మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు గుడివాడ గ్రామ సర్పంచ్ కి సమాచారం ఇచ్చారు. సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పుతున్నారు. సంఘటన స్థలాన్ని నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ డీ. నాగేశ్వరరావు, సీఐ రాఘవరావు, తహశీల్దార్ ఎస్.మధుసూదన్ రెడ్డి, కేతపల్లి ఎస్సై ఎం.అనిల్ రెడ్డి పరిశీలించారు. సూర్యాపేట, నకిరేకల్ అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను ఆర్పేందుకు సిబ్బంది కృషి చేశారు. అయినప్పటికీ నష్టాన్ని నివారించలేకపోయారు. అగ్ని ప్రమాదం పౌరసరశాఖ అధికారులు చెబుతున్న కథనాలు పలు అనుమానాలకు తావు ఇస్తున్నాయి. కరెంటు సరఫరా లేని మూసి ఉన్న, జన సంచారం లేని రాతిబండలపై నిర్మించిన గోదాములో అగ్ని ప్రమాదం జరగడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేష్‌యాదవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీసీ యువజన సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామరచర్ల మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన చింతల మహేష్ యాదవ్‌ని నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. బుధవారం నియామక పత్రాన్ని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద అందచేసి లింగంగౌడ్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనాదిగా బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీల కులగణన ప్రారంభించాలన్నారు. త్వరలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు సీఎం కేసీఆర్ పెద్ద పీట వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, మహేష్ గౌడ్, చేగొండి మురళియాదవ్, దాసరాజ్ జయరాజ్, మల్లికంటి వెంకటయ్య, వజ్రగిరి అంజయ్య, పూసల సత్యం, అంజి తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

గురువారం 23 ఫిబ్రవరి 2023

నట్టల నివారణా మందులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం మేకలకు, గొర్రెలకు ఉచితంగా అందించే నట్టల మందులను గొర్రెల మేకలపెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ వన్నాల రమా మల్లారెడ్డి సూచించారు. బుధవారం మండలకేంద్రంలో నట్టల నివారణా మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించి మాట్లాడారు. ఈకార్యక్ర మంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సబ్‌జైలును సందర్శించిన డీఐజీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర జైళ్ల శాఖ డీఐజీ ఎస్ మురళీబాబు వార్షిక తనిఖీ నిమిత్తం బుధవారం జిల్లా సబ్‌జైలు అధికారి శోభన్‌బాబుతో కలిసి హుజూర్‌నగర్ సబ్‌జైలును తనిఖీ చేశారు.అనంతరం ఆయన ముద్దాయిలతో మాట్లాడారు.జైలులో ముద్దాయిలకు అందజేస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు.జైలులో నెల కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో సబ్‌జైలు అధికారి మంగ్తా, జైలుహెడ్ వార్డెన్ సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆటోమేటిక్ స్టాటర్‌ను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామంలో రైతులు వరిపంట పొలాలకు కోసం వినియోగిస్తున్న ఆటోమేటిక్ స్టాటర్లను విద్యుత్ ఏఈ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా విద్యుత్ఏఈ మాట్లాడుతూ రైతుల అవసరం లేకున్నా వాటిని వినియోగిస్తున్నారన్నారు. వినియోగం ఎక్కువ అవుతున్నందును ఆటోమెటిక్ స్టాటర్లను తొలగిస్తున్నామన్నారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభు త్వం వైపు 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని చెబుతున్నారని రైతులకు 8గంటలు కూడా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. మరోవైపు విద్యుత్ అధికారులు ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించొద్దని కోరారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన వెంపటి రాములు కుటుంబానికి బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. ఈ నెల15న పార్టీ సీనియర్ నాయకులు వెంపటి రాములు అనారోగ్యంతో మరణించారు.మృతుని కుటుంబాన్ని పలువురు పార్టీ నాయకులు పరామర్శించారు.ఆదిరెడ్డి జ్ఞాపకార్థం రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలకార్యదర్శి వర్గ సభ్యులు షేక్‌సైదా, వీరబోయినవెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం, శాఖా కార్యదర్శులు భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, వెంపటి పరుశరాములు, శ్రీను, సుందరయ్య,పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



జనతా ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాటం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజా సమస్యలే అజెండాగా జనతా ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడుతామని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు.ఆ పార్టీ ప్రథమ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం విక్రమ్‌భవన్ ముందు జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.అనునిత్యం ప్రజల్లో ఉంటామన్నారు.ప్రజల్లో ఉంటూ వారిని చైతన్యం కల్పించడంతో పాటు తిరుగుబాటు నేర్పి సమస్యలపై పోరాటం చేసి విప్లవం సాధించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, అధ్యక్షులు చంద్రకళ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, ప్రజాపంథా సూర్యాపేట పట్టణ కార్యదర్శి గులాం, రేణుక, జయమ్మ కవిత, గౌరమ్మ, లక్ష్మీ,రమేశ్, జీవన్, వాజిద్, సునీత, శ్రీదేవి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు.సూర్యాపేట మండలపరిధిలోని లక్ష్మీతండా గ్రామపంచాయతీ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమానికి ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం,రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలన్న గొప్ప ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లూనావత్ సూర్యానాయక్,ఎంపీటీసీలు నునావత్ శాంతాబాయి, పాండునాయక్,ఉపసర్పంచ్ లూనావత్ మాత్యనాయక్, వార్డు సభ్యులు పాండు, వెంకన్న, సురేష్ ,చంద్రు, గ్రామ అధ్యక్షుడు బాబ్జీ, డాక్టర్లు స్రవంతి,కుసుమ,గ్రామకార్యదర్శి ఆయేషా, పీహెచ్‌ఎన్ సబిత, సూపర్వైజర్ ఫయాజ్, మంజుల,ధనలక్ష్మి ఏఎన్‌ఎంలు విజయ, సంధ్య, సరోజ, ఉపేంద్ర, మంజుల, జయమ్మ, అంగన్వాడీ టీచర్స్ శైలి, హెల్త్ సిబ్బందిపాల్గొన్నారు.





మహిళలందరికీ కేసీఆర్ కిట్ అందేలా చూడాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవమైన మహిళలందరికీ కేసీఆర్ కిట్ అందించేందుకు కృషి చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి కిరణ్ అన్నారు.బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు .ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసూతిశాతాన్ని పెంచాలని సూచించారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, రేణుక, రమాదేవి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర మానిటరింగ్ టీం సభ్యుల పర్యవేక్షణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల, గూడెపుకుంట తండా, జల్మాల్‌కుంటతండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తొలిమెట్టు కార్యక్రమాన్ని ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర మానిటరింగ్ సభ్యులు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. తరగతిగది బోధన ఎలా ఉందని, సోపానాలు అమలు జరుగుతున్న తీరు, టీఎల్ఎం ఉపయోగించే తీరు, తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.ఇంకా కొంత మెరుగైన తరగతిగది బోధన జరగాలని విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల యొక్క రాత పుస్తకాలను, నిర్వహించిన ఫార్మేటివ్ టెస్టులను ,బేస్ లైన్ పరీక్ష ఫలితాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ మంగారెడ్డి,ఎస్ఆర్‌జీ సైదిరెడ్డి, ఎంఈఓ రవి పాల్గొన్నారు.



అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం



నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ శుద్ధజలాలు ఇంకా మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రజలకు అందడం లేదని మండల ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్యల దృష్టికి పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తెచ్చారు. బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో సంబంధిత అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు,ప్రజా ప్రతినిధులకు ఎంపీపీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.సమావేశంలో కొన్ని గ్రామాల్లో ఇంకా ఎందుకు మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందడం లేదని అధికారులపై ఎంపీపీ, జెడ్పీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశంలో అధికారుల దృష్టికి సర్పంచులు, ఎంపీటీసీలు తీసుకొచ్చినప్పటికి పట్టించుకోకుండా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. వేసవిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. లేని యెడల ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, మిషన్ భగీరథ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగయువతకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుద్యోగ యువతీ యువకులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు.బుధవారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ భవన్లో ఈనెల 25న నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయాలని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.కోదాడ నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయివేట్ కార్పొరేట్ రంగాల్లో 72 కంపెనీలు 9000 ఉద్యోగాలను అందించేందుకు కోదాడకు వస్తున్నట్టు తెలిపారు.బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు మాట్లాడుతూ మాట్లాడుతూ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగాలను వెతుక్కుంటూ వెళ్లే దానికంటే తమ ముంగిటకు వచ్చి ఉద్యోగాలు ఇస్తున్న కంపెనీ యజమాలకు అభినందించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి నిరుద్యోగుల సంక్షేమానికి చేస్తున్న కృషిని అభినందించారు.ఈ బహుళ జాతి కంపెనీల హెచ్ఆర్ మన్మోహన్, రామ్‌చల్ల, రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు,ఐదు బయోడేటా ఫామ్ లు తీసుకురావాలన్నారు. ఒకటి కన్న ఎక్కువ కంపెనీలలో ఇంటర్వ్యూకు అటెండ్ కావాలని తెలిపారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, లేని పక్షంలో స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకునే సదుపాయం ఉందన్నారు.20 కన్నా ఎక్కువ కంపెనీలు స్పాట్లోనే అపాయింట్మెంట్ లెటర్ ఇవ్వడానికి అవకాశం ఉందని, విద్యార్థులు తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, అనంతగిరి జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాసరావు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు,సుధాకర్, చిలక రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కవల పిల్లలుగా జన్మించడం ఎంతో అదృష్టం

నవతెలంగాణ-కోదాడరూరల్

కవల పిల్లలుగా జన్మించడం ఎంతో అదృష్టమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవల పిల్లలను చూస్తే ఎంతో వింత కలుగుతుందన్నారుఇంతమంది కవల పిల్లలను ఒక వేదిక మీదికి రావడం అభినందనీయమన్నారు.వీరిని ఒక వేదిక మీదికి తీసుకువచ్చిన చలగంటి రామారావు, లక్ష్మణ్‌లను అభినందించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత రాధారెడ్డి,పట్టణఅధ్యక్షులు చందు నాగేశ్వరరావు, చలిగంటి రామారావు ,చలిగంటి లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు, ప్రసాద్‌రెడ్డి, తుమ్మలపల్లి భాస్కర్, మామిడి రామారావు, ఒంటిపులి శ్రీనివాస్, జయస్కూల్ ప్రిన్సిపాల్ వేణు, చలికంటి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



సమాచారం ఇవ్వలేదని కమిషనర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని గుర్రంబోతండాకు చెందిన రూపవత్ మూర తనకు తహసీల్దార్ కార్యాలయంలో భూమి సమాచారం కోసం దరఖాస్తు చేసుకొని రెండు నెలలు గడిచినా సమాచారం ఇవ్వలేదని, సమాచారం సమాచార హక్కుచట్టం కమిషనర్ హైదరాబాద్‌కు ఫిర్యాదు చేసినట్టు బుధవారం తెలిపారు.ఈవిషయమై ఆయన మాట్లాడుతూ పెదవీడు శివారులోని గుర్రంబోడు పునరావాస కేంద్రంలో సర్వే నెంబర్ 540లో తనకు 2. 20 గుంటల భూమి ఉందని, 2017-2018 అడంగల్ పహాని,ఇతర సమాచారం ఇవ్వాలని 14-9-2022న కార్యాలయంలో సమాచార హక్కు చట్ట ప్రకారం చేసుకున్నానని తెలిపాడు. 60రోజుల గడిచినా ఇవ్వకపోవడంతో 15-11-2022న హుజుర్‌నగర్ ఆర్డీఓకు ఫిర్యాదు చేశానన్నారు.ఈ విషయంలో తహసీల్దార్‌ను సమాచారం అడిగితే, డిప్యూటీ తహసీల్దార్ దగ్గరికి వెళ్లాలని చెప్పాడని,పలుమార్లు ఆయన వద్దకు వెళ్తే చీదరించుకుంటూ నాదగ్గరకు రావొద్దని, ఇష్టం వచ్చినచోట అప్పీలు చేసుకోమని చెప్పడంతో, గత్యం తరం లేక హైదరాబాద్ కమిషనర్‌ను ఆశ్రయించినట్టు తెలిపాడు.



గర్భిణులకు ప్రత్యేక వైద్యపరీక్షలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీలకు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీహెచ్‌ఓ చరణ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.వారికి ప్రత్యేక అవగాహన కల్పించారు.102 వెహికల్ ద్వారా గర్భిణులను ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో రమణమ్మ, ఊర్మిళ సెకండ్ ఆశాలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని అన్ని గ్రామాల్లోనూ నీటిఎద్దడి లేకుండా చూడాలని ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదేశాలనుసారం మిషన్ భగీరథ తాగునీటి సమస్యలపై ప్రజాప్రతినిధులు ,అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.సీఎం కేసీఆర్ అపర భగీరథుడు అన్నారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ మేథోమధనం నుండి ఉద్భవించినదే మిషన్ భగీరథ అన్నారు.ప్రభుత్వ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు.ముందస్తు ప్రణాళికలతో ఎక్కడా నీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మునగాల

మండలంలోని మాధవరం యూపీఎస్ పాఠశాలను బుధవారం కలెక్టర్ వెంకట్రావు ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు న్యాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సులభపద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యను బోధించాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాన్నారు.మన ఊరు-మన బడిలో భాగంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాలను పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంతకుముందు పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు.కలెక్టర్ వెంట పాఠశాల హెచ్ఎం నవీన్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.



అర్హులైన ప్రతి గీత కార్మికునికి సభ్యత్వం ఇవ్వాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అర్హులైన ప్రతి గీత కార్మికునికి ప్రభుత్వం సభ్యత్వం ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడ్డి అంజిబాబు డిమాండ్ చేశారు.మండలంలోని దూపహాడ్ గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాటి చెట్లు ఎక్కుతున్న 30 మంది గీత కార్మికులకు కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై కుమారస్వామి తాటి టాకింగ్ టెస్ట్ నిర్వహించారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటి చెట్లు ఎక్కుతున్న గీత కార్మికులందరికీ సభ్యత్వం గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, గుర్తింపు కార్డు ద్వారానే ప్రభుత్వం గీత కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని అన్నారు. 50 సంవత్సరాల నిండిన ప్రతిగీత కార్మికునికి వృద్ధాప్య పెన్షన్ వస్తుందని తెలిపారు. ప్రమాదశావత్తు తాటి చెట్టు పైనుండి పడి గాయపడిన మృతి చెందిన సభ్యత్వాలు ఉంటేనే సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు.ఎక్సైజ్ ఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ గీత వృత్తి చాలా ప్రమాదకరమైనదని గీత కార్మికులు చాలా జాగ్రత్తతో తాటిచెట్లు ఎక్కాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జమీందర్ నజీర్, గఫూర్, వనజ, కల్లు గీత కార్మికసంఘం మండల అధ్యక్షుడు పొడిశెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, గ్రామ సొసైటీ అధ్యక్షుడు గోపగాని వెంకన్న, గోపగాని లచ్చయ్య, గోపగాని సైదులు, గోపగాని అంజయ్య, గోపగాని శీను, ఎరుకల వీరయ్య గోపగాని కృష్ణ, కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

నవతెలంగాణ-చిలుకూరు

రానున్న వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని మండలం ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు.గ్రామాలలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.జానిమియా, మిషన్ భగీరథ డీఈఈ దేవభిక్షం, ఎంపీడీఓ ఈదయ్య,ఎంపీఓ పాండుయాదవ్, గ్రిడ్ ఏఈ రితిక్, పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో ఒకరు మృతి

నవతెలంగాణ-మోతె

విద్యుద్ఘాతంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.ఎస్సై నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జక్కుల లింగయ్య(60) అదే గ్రామంలో బయ్యా మల్లమ్మ మృతి చెందగా దహనసంస్కారాలకు ఆమెను స్మశాన వాటికకు తరలించాడు.అక్కడ ఉన్న ఎర్త్ తగలడంతో విద్యుద్ఘాతమై మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.మృతుని కుమారుడు సైదులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-మునగాల

హోటల్స్, రెస్టారెంట్లను యజమానులు ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆహారభద్రత తనిఖీల అధికారి కల్యాణ్‌చక్రవర్తి అన్నారు.మండలకేంద్రంలో బుధవారం ఆయన పలుహోటళ్లు, రెస్టారెంట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటలు తయారు చేసే పరిసరాలు పరిశుభ్రంగా వుండాలని సూచించారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విక్రయ కేంద్ర నిర్వాహకులకు సూచించారు.తాజాగా ఉండి వేడివేడిగా అప్పటికప్పుడు తయారు చేసిన ఆహార పదార్థాలు మాత్రమే వినియోగదారులకు విక్రయించాలని ఆదేశించారు.ఆహార విక్రయదారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వంటకాలు ఇంపుగా కనిపించేందుకు అధికంగారంగులు వినియోగించొద్దన్నారు.కేకుల తయారీదారులు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.నిల్వ ఉన్న ఆహార పదార్థాలు విక్రయించకూడదని తెలిపారు.ఆయన వెంట లతీఫ్ వున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
గురువారం 23 ఫిబ్రవరి 2023



పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ- అడ్డగూడూర్

మండల కేంద్రానికి చెందిన దాసరి వెంకటయ్య కుమారుడు సతీష్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం సతీష్ దశదినకర్మలో భాగంగా వెంకటయ్య పదతరగతి 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ. 58 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా చనిపోయిన సతీశ్ 2006 -07 పదోతరగతి బ్యాచ్ వాళ్ల రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

'ఉదారతను చాటిన ఎమ్మెల్యే'

నవతెలంగాణ - అడ్డగూడూరు

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పేదలకు సహాయం చేస్తూ తమ ఉదారతను చాటుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చీపురి అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడైన షేక్ అజ్జీ బాబు కూతురు సనా పెండ్లికి రూ. 25 వేల ఆర్థికంగా సహాయం అందజేసినట్టు తెలిపారు. గతంలో 60 వేల విలువగల ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్ ని అందజేశారని తెలిపారు. నిరు పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న అభివృద్ధి ప్రదాత గాధరికిషోర్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రంగారెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయిన రంగన్న
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



అమరజీవి కందాల రంగారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో సీపీఐ(ఎం) మండల, మున్సిపాలిటీ కమిటీల ఆధ్వర్యంలో కందాల రంగారెడ్డి 37వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి స్థూపానికి, పార్టీ పట్టణ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ రంగారెడ్డి మరణించి 37 ఏండ్లు గడుస్తున్నా ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయారన్నారు. రంగన్న చిన్నతనం నుండే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పేదలకు భూములు పంచాలని, కూలీలకు కూలి పెంచాలని, రైతాంగ, గీత, వృత్తిదారుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. 37 ఏండ్ల క్రితం రంగారెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేని దుర్మార్గులు ఆయనను హత్య చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) బలోపేతానికి రంగన్న కృషి మరువలేనిదన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రంగన్న ఎంతో కృషిచేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశ ఐక్యతకు భంగం కలిగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, మున్సిపాలిటీ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా, మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, కందాల రవీందర్‌రెడ్డి, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, అంతటి అశోక్, గోశిక స్వామి, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య గోశిక కరుణాకర్, ఉష్కాగుల రమేశ్, పల్చం రాములు, బొడ్డు అంజిరెడ్డి, ఉష్కాగుల శ్రీను, బత్తుల దాసు, నెల్లికంటి నర్సింహా, దేప రాజు, దాడి సురేందర్‌రెడ్డి, ఎమ్‌డి.ఖయ్యూమ్, తొర్పునూరి మల్లేశం, అయిలయ్య, శివ, చింతకింది పాండు పాల్గొన్నారు.



జంగారెడ్డిపల్లిలో ఆయిల్ ఫామ్ సాగు

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో రైతు బద్దం మహేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ మొక్కలను ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శివరాత్రి ఎల్లమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమతా రెడ్డి, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మెన్‌వాకిటి అనంతరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ పోలెపాక బిక్షపతి,మార్కెట్ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ పల్లెర్ల రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులపై దాడి అప్రజాస్వామికం

- ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ- రామన్నపేట

న్యాయవాదులపై దాడి అప్రజాస్వామికమని ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో నల్గొండ జిల్లా కేంద్రంలో న్యాయవాదిపై చేసిన దాడిని ఖండిస్తూ, విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, నాయకులు యాదాసు యాదయ్య, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



కనీస వేతనాలు అమలయ్యేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.బుధవారం కాన్ఫరెన్స్ హాలులో 2022-24 సంవత్సరాలకు సంబంధించిన ఎస్ఎంఆర్. కనీస వేతనాల గెజిటును కలెక్టర్ ఆమోదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గెజిట్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనల ననుసరించి కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలని, వివిధ శాఖలలోని వివిధ కేటగిరీలలో పనిచేసే సిబ్బంది పని వేళలు, వేతనాలపై పర్యవేక్షించాలని, ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలని జిల్లా లేబర్ ఆఫీసర్ అలీముద్దీన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్ వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ మేనేజిమెంట్ కమిటీ సమావేశం

కేంద్రీయ విద్యాలయ మేనేజిమెంట్ కమిటీ సమావేశం బుధవారం కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. హైదరాబాద్ హైవే రోడ్డులో నూతనంగా నిర్మించిన భవనంలోనికి కేంద్రీయ విద్యాలయ భవనం మూడు నెలల్లో మారనున్నందున సర్వీస్ రోడ్ సౌకర్యం గురించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతమున్న భవనంలో విద్యుత్ స్థంభం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. నీరు లీకేజీ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పంచాయితీరాజ్ డిఇ గిరిధర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రియరాణి, డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్ ధరణి కుమార్, పంచాయతీరాజ్ ఎఇఇ ప్రసాద్, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు రమేశ్, జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా చింతల పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ - భువనగిరి



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారం పట్టణంలోని దీప్తి హోటల్‌లో నిర్వహించారు. చింతల అబిమాని కుతాడి సురేష్ అయనను గజమాలతో స్వాగతం పలికారు. జన్మదిన సందర్భంగా అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువలతో, బోకేలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 32 ఏండ్లుగా భువనగిరి నియోజకవర్గం ప్రజలు తనకు అండదండలు అందించి ఆశీర్వదించి ప్రోత్సహించారన్నారు. వారికి రుణపడి ఉంటానన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ప్రభుత్వ స్థలంలో అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి దేవాలయాన్ని నిర్మిస్తున్నందుకు దేవాలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలెం మనోహర శర్మ , అర్చకులు మంగళగిరి శేషగిరి , మంగళగిరి వరదరాజులు, వేదాటి సత్యనారాయణ శాస్త్రి, బ్రహ్మశ్రీ డాక్టర్ పాషకంటి ధనుంజయ శాస్త్రి, శంకరయ్య అయ్యప్ప స్వామి కమిటీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ , గౌరవాధ్యక్షులు సరాబు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పాశికాంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పందులు, కుక్కలు తిరగడంపై డీఈఓ అగ్రహం

- వండిన వంటలు మెనూ ప్రకారం లేవు
- ఉపాధ్యాయుల ఓసీఎల్ రద్దు
- జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి
- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ- ఆలేరురూరల్

మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలు భోజనం చేస్తుండగా పందులు, కుక్కలు విద్యార్థులతోనే భోజనం చేస్తున్నాయని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల నవతెలంగాణలో కొలనుపాక పాఠశాలలో 'పందులతో పరేషాన్' అనే కథనానికి డీఈఓ స్పందించారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన సమయంలో వండిన వంటకాలు మెనూ ప్రకారం లేవని పేర్కొన్నారు. పిల్లలు భోజనం చేస్తుండగా పందులు, కుక్కలు తిరుగుతున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలకు ప్రహరీ గోడ భోజనశాల ,పరిసరాలను పరిశీలించి మన ఊరు మనబడి కింద మంజూరైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి నిర్మాణాలు చేపట్టినందున తక్షణమే నిర్మించాలని గ్రామ సర్పంచ్‌ని కోరారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి ఓసీఎల్‌ను రద్దు చేయాలని ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్యకు సూచించారు. పాఠశాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి అందరూ ఇంటి బాధ్యతగా తీసుకొని విధులు నిర్వర్తించాలని ఉపాధ్యాయులకు సూచించారు, స్టాకు, టెస్ట్, ఇతర రిజిస్టర్లను పరిశీలించి వాటిలో పనితనం సరిగ్గా లేదని పేర్కొన్నారు .మధ్యాహ్నం భోజనం సరిగా లేనందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్యకు షోకేస్ నోటీసు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మెన్ రాజబోయిన కొండల్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదిక్ ఆసుపత్రిని మార్చొద్దు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో కొనసాగుతున్న ఆయుర్వేదిక్ ఆసుపత్రిని మరోచోటికి మార్చాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆ శాఖ కమిషనర్‌కు పలు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ప్రస్తుతం మండల కేంద్రంలోని చౌరస్తాలో నిర్వహిస్తున్న ఆయుర్వేదిక్ ఆస్పత్రి భవనాన్ని ఆ శాఖ మాజీ సూపరింటెండెంట్ వైద్యుల మోహన్ రావు జ్ఞాపకార్థం వారి కుటుంబం విరాళంగా అందజేశారన్నారు. వృద్ధులకు పలువురు రోగులకు చౌరస్తాలో అందుబాటులో ఉన్న ఈ ఆసుపత్రిని మరోచోటికి మార్చాలని నిర్ణయం వెనుక అందులో పని చేసే డాక్టర్ల కుట్ర ఉందన్నారు.



ప్రస్తుతం ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ సమయపాలన పాటించకుండా ఇష్టాను సారంగా విధులకు వచ్చి పోతుందని ఆరోపించారు. గ్రామానికి దూరంగా ఉంటే రోగుల సంఖ్య తగ్గించడంతో పాటు ఇష్టానుసారంగా విధులకు వచ్చి పోవచ్చని భావించిన డాక్టర్ పై అధికారులకు తప్పుడు రిపోర్టులు ఇస్తుందని ఆరోపించారు. ఫలక్నామా గుట్ట వద్ద ప్రస్తుతం నిర్వహిస్తాబడుతున్న పీహెచ్సీ భవన సముదాయంలో ఆయుర్వేదిక్ ఆసుపత్రిని మార్చాలని భావిస్తున్నట్టు ఆయన ఆరోపించారు.అక్కడికి మార్చడం ద్వారా వృద్ధులు అంత దూరం వెళ్లడం కష్టమవుతుందన్నారు.చౌరస్తాలోనే ఆయుర్వేదిక్ ఆసుపత్రిని నిర్వహించాలని ఆయన కోరారు.ఆయుర్వేదిక్ ఆసుపత్రిని మరోచోటికి మార్చొద్దని కోరుతూ ఇప్పటికే స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే , కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

చట్టసభల్లో అన్ని కులాలకూ ప్రాతినిధ్యం ఉండాలి

నవతెలంగాణ -రామన్నపేట

దేశంలో ఉన్న జనాభా కు అనుగుణంగా చట్టసభల్లో అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఉండాలని ఆ దిశగా పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ మండల అధ్యక్షుడు మేడి సంతోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాజకీయ చైతన్య సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించే రాజకీయ చైతన్య సభను విజయవంతం కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, కోశాధికారి గట్టు రమేష్, మండల సీనియర్ నాయకులు నోముల చిరంజీవి, చిట్యాల మండల నాయకులు గ్యార శేఖర్, బి ఎస్ పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కండ్లల్లో వెలుగు నింపుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్



పేదల కండ్లల్లో కంటి వెలుగు కార్యక్రమం వెలుగులు నింపుతోందని సర్పంచ్ భీమగాని రాములు అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 85 మందికి పరీక్షలు నిర్వహించి, 26 మందికి అద్దాలు ఇచ్చినట్టు తెలిపారు.14 మందికి ఆపరేషన్ కోసం సిఫారసు చేసినట్టు తెలిపారు. ఈ శిబిరంలో ఎంపీపీ చీర శ్రీశైలం, పెద్ద కందుకూరు మాజీ గ్రామ సర్పంచ్ భీమగాని మాధవి రాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్‌సీని అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ - భువనగిరి



పీఆర్‌సీని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్ -82 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్ఇ ఆఫీస్ ఎదుట లంచ్ అవర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా .ఆర్టిజన్ కార్మికులకు 24/7ఇంక్రిమెంట్ , పర్సనల్ పే ను తీసి బేసిక్ లో కలిపి పీఆర్‌సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు బీసీ సంఘం నాయకులు బొబ్బిల మురళి డివిజన్ అధ్యక్షులు ధరణి నరేష్ కార్యదర్శి బాల నరసింహ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ అధ్యక్షులు బోట్ల రమేష్, టీఎంఎస్పీడీసీఎల్ కంపెనీ సభ్యులు కంతి భాస్కర్ మరియు చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని లింగస్వామి గౌడ్ కార్యదర్శులు నరేష్, బాలశంకర్. పచ్చిమట్ల రాజు బోట్ల నరేష్ మల్లేష్ గోపాల్ సబ్ డివిజన్ నాయకులు అనిల్ పవన్,సురేష్, ఎల్లయ్య, కిషన్,నర్సింహా, కొండల్ రెడ్డి,మల్లేష్, రాజశేఖర్, రమేష్, మల్లేష్, కర్ణ, గోపాల్, జంగయ్య అర్జున్ రెడ్డి, అరుణ్, బాలరాజు పాల్గొన్నారు.

కౌన్సిలర్ బేతి రాములు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ బేతి రాములు జన్మదిన వేడుకలను బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మోటకొండూర్ జెడ్పిటిసి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, కందుల శంకర్,కూతాటి అంజన్ కుమార్, పత్తి వెంకటేష్, పేరపు సిద్దులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణా మందులు



నవతెలంగాణ-గుండాల

మండలంలోని అన్ని గ్రామాల్లోనూ సుమారు 5600 గొర్రెలు,మేకలకు ఉచితంగా నట్టల నివాంణా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన మండల వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాని గొర్రెల, మేకల పెంపకాదారులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డా. ప్రత్యూష,డా.యాకూబ్ అల్లా డైరెక్టర్ ఇమ్మడి దశరథ,సర్పంచులు చిందం వరలక్ష్మి ప్రకాష్,పందుల రేఖ యాదగిరి,తూనం రమేష్ ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి,జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు,పశు వైద్య సిబ్బంది విఏ రాజు, గోపాలమిత్ర వంగూరి గోవిండ్, శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మూగ జీవాలు వ్యాధుల భారిన పడకుండా ముందస్తుగా నివారణ చర్యలు భాగంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నట్లు అన్నంపట్ల గ్రామ సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి అన్నారు, బుధవారం నాడు గ్రామంలోని జీవాలకు ప్రభుత్వం నుండి అందుతున్న నట్టల మందును ఉచితంగా పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ఉష, డాక్టర్ శిరీష, సిబ్బంది శ్రీశైలం, బుచ్చయ్య, సిద్ధులు, జాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : గొర్రెలు, మేకలకు నట్టల నివారణా మందులు వేయించాలని వెటర్నరీ డాక్టర్ చైతన్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నట్టల నివారణా కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు ఈ కార్యక్రమంలో మోటకొండూరు వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ గౌడ్, కురుమ సంఘం ఉపాధ్యక్షులు పత్తి వెంకటేష్ ,పూల శ్రవణ్ ', మహిమూర్, రాగుల శంకర్ ,జూకంటి సాయి మల్లయ్య ,ఎమ్మే భాస్కర్, పశు వైద్య సిబ్బంది రమ స్వామి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ -రామన్నపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్షం చేయకుండా నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆ వేదిక 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు నరసింహ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వనం ఉపేందర్ మాట్లాడుతూ ఆత్మ గౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28 వరకు రాష్ట్రవ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు జరుపుతున్నామని తెలిపారు. ముగింపుగా హైదరాబాదులో ఈనెల 28 నాడు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, మరో ఉపాధ్యక్షులు నొముల రవివర్మ మండల నయకులు పారిశ్రాము కన్నబొయిన మంగమ్మ, కే సత్యనారాయణ, సోయిల్ యాదయ్య, నరసింహ్మ, తదితరులు పాల్గొన్నారు.



వేడుకకు హాజరైన ప్రముఖులు

నవతెలంగాణ- యాదగిరి గుట్ట

పట్టణ పరిధిలోని ఎస్వీకే ఫంక్షన్ హాల్‌లో జరిగిన యాదాద్రి టెంపుల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు మనుమరాలు తొట్టెల కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని చిన్నారికి ఆశీర్వచనం చేశారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చుక్కల సత్యం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డి.రాంరెడ్డి, దేవస్థానం ఏఈఓ గజ్వేల్ రఘుబాబు, మాజీ ఏఈఓ మేడి శివకుమార్, నాయకులు ఎం. మల్లేష్ ,ఆకుల నర్సింగారావు, పసుల వెంకటేశ్, ఎండి.ఖలీల్ ,సుదగాని గోపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షునిగా నాగరాజు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన గడ్డం నాగరాజు ఐఎఫ్‌టీయూజిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికయ్యారు .సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు..

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల కేంద్రానికి చెందిన జూపల్లి సత్యనారాయణ అకాల మరణం చెందగా, ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబానికి తన వంతు సహాయంగా పీఏసీఎస్ చైర్మెన్ గూదె బాల నర్సయ్య రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూపల్లి భరత్ ,మాజీ ఉపసర్పంచ్లు ఉప్పల నరసింహారెడ్డి, బేతాళ శ్రీనివాస్, బండి శివాజీ, నరసింహ పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత లయన్ దేవులపల్లి గణేష్ సహకారంతో ఫనిగిరి గ్రామ అనాథ ఆశ్రమంలో అనాథలకి పండ్లు, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సాయంత్రం సమయంలో అనాథలకు అన్నదానంతో పాటు స్నాక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్యగౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, చారి, లక్ష్మణ్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఏరియాస్పత్రిలో మహిళకు రక్తం అవసరం ఉండగా వెంటనే స్పందించి జన చైతన్య ట్రస్ట్ ఫౌండర్ పినపరాల వంశీ తన రక్తం ఇచ్చి ఆపదనుండి ఆదుకున్నారని డీఎస్ఆర్ టెస్ట్ చైర్మెన్ దగ్గుబాటి బాబురావు తెలిపారు. వంశీ ఇప్పటికే పదిసార్లు రక్తదానం చేశాడని తెలిపారు.ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసినట్టయితే వారి ప్రాణాలు నిలబడతాయన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ దుర్గా మల్లేశ్వరి, శ్రీ శివాలయం దేవాలయాల ఎదుట శ్రీ అభయాంజనేయ స్వామి 27 అడుగుల భారీ విగ్రహ ప్రతిష్ఠాపనకు సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేద పండితులు వాసు దేవచార్యుల శిష్య బృందం వేదమంత్రాలతో శిలా వేసి గ్రామ ప్రజలతో బంగారం పగడం ముత్యంతో కూడిన నవధాన్యాలు వేసి భూమి పూజను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్త మండలి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపల్‌పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు ముగిశాయి.మంగళవారం రాత్రి త్రిశూలస్నానం, ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు.దీంతో కార్యక్రమాలు ముసినట్టుగా దేవాలయ కమిటీ చైర్మన్ జెరిపోతుల భిక్షం చెప్పారు.ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు షేక్ జానీమియా, చెరుకుపల్లి ఉపేందర్, చెరుకుపల్లి భవాని, చింత శోభ, మండలి నాగయ్య, సాట్టు సాయి పాల్గొన్నారు.

ముగిసిన నాగులపహాడ్ జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని ప్రఖ్యాత, పురాతన నాగులపహాడ్ శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన జాతర ఉత్సవాలు బుధవారం రాత్రి పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి కోలాటం, కబడ్డీ పోటీలలో గెలుపొందిన మొదటి బహుమతి నూతనకల్, రెండవ బహుమతి నడిగూడెం, మూడవ బహుమతి కల్లూరు, నాల్గవ బహుమతి నాగులపహాడ్, ఐదవ బహుమతి సిరికొండ గెలుపొందగా, కోలాటం మొదటి బహుమతి చందులాల్ తండా, రెండవ బహుమతి దోసపహాడ్, మూడవ బహుమతి పొట్లపహాడ్, నాల్గవ బహుమతి బెజ్జికల్, మహిళా కబడ్డీ మొదటి బహుమతి సింగారెడ్డిపాలెం గురుకుల, రెండవ బహుమతి నల్గొండ, మూడవ బహుమతి నాగులపహాడ్, ఐదవ బహుమతి అనాజీపురం మోడల్ స్కూల్ గెలుపొందారు. ఈ సందర్భంగా బహుమతుల దాతలు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మాజీ జవాన్ ఏపూరి నగేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధుల వెంట దేవతమూర్తుల విగ్రహాలను ఆటపాటల నడుమ, భజనలు నిర్వహిస్తూ ఊరేగింపు చేశారు. గ్రామములోని ప్రతీ ఇంటికి లడ్డు, పులిహోర, ప్రసాదం ఉచితంగా పంపిణీ చేశారు. అవాంఛనీయ సంఘటనలు ఏవి జరగకుండా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించినదుకు ఉత్సవ కమిటీకి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొండ జనకిరాములు, సంకరమద్ది శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒగ్గు సతీష్, నారాయణ వెంకటరెడ్డి, కుర్రి శ్రీనివాస్, రాయి రమేష్, మీసాల సోములు, ఎదుళ్ళ రాంరెడ్డి, సంకరమద్ది జగ్గారెడ్డి, సంకరమద్ది మధుసూదన్ రెడ్డి, ఒగ్గు దేవయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాయామ ప్రదర్శన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో లయోలా కళాశాలకు చెందిన విద్యార్థినులు బుధవారం ధ్యానం, ప్రాణాయామ ప్రదర్శన నిర్వహించారు. ప్రాణాయామం అంటే ప్రాణశక్తిని విసరింపజేసి అదుపులో ఉంచడమన్నారు.ప్రాణాయామం మనస్సును ఏకాగ్రం చేయడానికి, శరీరాంతర్గత నాడీశుద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.ప్రాణాయామం చేయడం వల్ల మన శరీరంలోని 80 వేల నరాలు శుద్ధిఅవుతాయన్నారు.ఇలా శుద్ధి అవ్వడం వల్ల శరీరంలోని ఎనర్జీ ఫ్లో బ్యాలెన్స్ అవుతుందన్నారు..ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థినులు అల్లాడ మానస, కొప్పుల జ్ఞానసిరి, మదస్తు శ్రీనిధి, పాల్వాయి ఆకర్షరెడ్డి, తెలుకుంట్ల హారిక, వజ్రోజు అఖిల, కాట సింధుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా 'కంటి వెలుగు'

నవతెలంగాణ-సూర్యాపేట

పేదలు ప్రతి రోజు కూలి పనులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వారు కంటి చూపు మీద శ్రద్ధ పెట్టకపోవడంతో కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, అటువంటి వారి కోసమే పట్టణంతో పాటు శివారు ప్రాంత మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు.బుధవారం స్థానిక 10వ వార్డులోని కుప్పిరెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో నివసించే వారు కంటి పరిక్షలు చేయించుకునే స్థోమత లేరని గ్రహించి వారున్న ప్రాంతంలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎంకేసీఆర్,విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ఆదేశాలతో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పలు వార్డులలో విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన వయో వృద్ధులను పలకరించి, వారికి ఆసరా పెన్షన్లు అందుతున్నాయా?.లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.దగ్గర చూపు దోషం ఉన్న వారికి రీడింగ్‌గ్లాస్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు వెంపటిసురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్, వార్డు ఇన్‌చార్జి జనార్ధనాచారి, వార్డు ఆఫీసర్ రేగట్టి భార్గవ్‌కుమార్, జవాను ఎండి రఫీ, సూపర్‌వైజరు జానకమ్మ, కంటివెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, ఆప్టమిస్ట్ రేణుక, ఏఎన్ఎం రేణుక, అవంతి, సంధ్య డీఈఓ వనజ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి



మద్దిరాలలో...

వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ కోరారు.బుధవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.సీఎం



సూర్యాపేటలో...

కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమపథకాలతో పాటు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రజల వద్దకే వైద్యం తీసుకొచ్చి దేవుడు అయ్యారన్నారు.అవసరమైనపుడు ప్రజలు కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కన్నా సూరాంబవీరన్న,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుందూరు విష్ణు వర్ధన్‌రెడ్డి,సర్పంచ్ అక్కిరెడ్డిజ్యోతి ఉపేందర్‌రెడ్డి, వైస్ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, డాక్టర్ అశ్రితరెడ్డి, పర్యానాయక్, ఏఎన్ఎం వజ్రమ్మ,షాహిన్,చిన్ని,ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలపరిధిలోని భక్తాలపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని డాక్టర్ స్రవంతితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓంకారం, కార్యదర్శి మునీర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక,కర్షక జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగే కార్మిక ,కర్షక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ హాజరవుతారన్నారు.సదస్సుకు మూడు సంఘాల మండల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు,జిల్లా ఆఫీస్ బేరర్స్ హాజరు కావాలని కోరారు.

ఉచిత నట్టల నివారణా కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో 550 గొర్రెలు, మేకలకు నట్టల నివారణా మందులు తాపించారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి నాగేంద్రబాబు, డాక్టర్ సురేంద్ర, పశువైద్య సిబ్బంది సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీచట్టం కింద సీసీరోడ్డు నిర్మాణపనులను ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ చేతుల మీదుగా పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు బాధ్యతల ఎంపీఓ ఉపేందర్, సర్పంచ్ రమావత్ పీరమ్మ, ఉపసర్పంచ్ వాకసుధాకర్, బీఆర్ఎస్ నాయకులు రమావత్ భీముడు, పూలసైదులు, వనం శేఖర్, అప్పరబోయినశేఖర్, తవిటి సైదులు,కాంచని నాగరాజు పాల్గొన్నారు.

వ్యవసాయ బావుల స్టాటర్లను తొలగింపును అడ్డుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తామని అసెంబ్లీలో చెప్పిన ప్రభుత్వం పది గంటలు కూడా ఇవ్వడం లేదని,ఆటోమెటిక్ స్టాటర్ల తొలగింపును రైతులు అడ్డుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోనికి నెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.రెండు పంటలకు కాళేశ్వరం ద్వారా నీళ్ల ఇస్తామని చెప్పి ఇప్పుడు వారబందీ పెడుతున్నారన్నారు. ఈ సమా వేశంలో మండలఅధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎండి అస్లాం, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, చందు, మల్లయ్య, సైదులు పాల్గొన్నారు.

ఘనంగా కవల పిల్లల దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

కవల పిల్లల దినోత్సవాన్ని బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవీఎం పాఠశాలలో ఉన్న కవల పిల్లలను ప్రిన్సిపాల్ తిరుమల్‌రెడ్డి ఫాతిమారాణికు పూలతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విక్రమ్‌రెడ్డి,సంధ్య, మౌనిక,ఉష,మేరీ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఎక్కడ?

నవతెలంగాణ-సూర్యాపేట

బీసీలకు దేశంలో ఏ రంగంలోనైనా 14శాతం ప్రాతినిధ్యం మించడం లేదని యాదవ్ జన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్ అన్నారు.బుధవారం స్థానిక వెనుక బడిన తరగతుల బాలికల సంక్షేమ హాస్టల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల యంత్రం 2023 కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.దేశంలో 75 కోట్ల బీసీ జనాభా ఉండగా ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ లేదన్నారు.70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలే పొందుతున్నారని ఆరోపించారు. దేశంలో 18 రాష్ట్రాల నుండి ఒక్క బీసీ ఎంపీలు లేరని మండిపడ్డారు.హైకోర్టు జడ్జీలు 749 మంది ఉండగా, బీసీలు కేవలం 39 మంది హైకోర్టు జడ్జీలు ఉండడం చాలా విచారకరమన్నారు.ప్రభుత్వ రంగంలో 63శాతం అగ్రకులాలు ఉంటే 14శాతం బీసీలు ఉన్నారని ఇది న్యాయమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేదని వాటిని 22 శాతానికి తగ్గించారని విమర్శించారు.అభివృద్ధిలో ఉన్న వారికే రిజర్వేషన్లు కల్పిస్తే, వెనుకబడిన తరగతులకు ఎప్పుడు కల్పిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోల కర్నాకర్‌ముదిరాజ్, బీసీ సంఘం నాయకులు పరాల సాయి, అశోక్, లింగస్వామి, సంధ్య, రేణుక, స్వప్న, అనిత తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో డీటీపై ఆరోపణలు

- వివరణ కోరితే ఆఫీసుకురండని సమాధానం
- ఫోన్ లిఫ్ట్ చేయని తహసీల్దార్

నవతెలంగాణ-మఠంపల్లి

తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ ఆదాయ,కుల ధ్రువీకరణ కోసం కార్యాలయానికి వస్తే, అసభ్యంగా మాట్లాడుతున్నాడని,డబ్బులు ఇచ్చిన వారికే ఇక్కడ పని జరుగుతుందని,తుమ్మలతండాకు చెందిన గిరిజనుడు బుధవారం సోషల్ మీడియాలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిలబడి మాట్లాడిన మాటల వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీనిపై డీటీని ఫోన్‌లో వివరణ కోరితే నిర్లక్ష్యంగా ఆఫీసుకు వస్తే ఇస్తానని ఫోన్ పెట్టేసిన వైనం.తహసీల్దార్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయని పరిస్థితి.దీనిని బట్టి తహసీల్దార్ కార్యాలయం పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.గతంలోనూ అనేక కారోపణలు ఉన్నాయని పలువురు అంటున్నారు.వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏచర్ల ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఏచర్ల ముత్యాలమ్మ తల్లి నూతన దేవాలయం నిర్మాణం పనులకు ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ దేవతలను పూజించడం సంప్రదాయమన్నారు.సంస్కృతీ,సంప్రదాయాలకు మన తెలంగాణ పుట్టినిల్లు అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్ యరమాల సుశీల బెంజిమెన్, ఎంపీటీసీ యరమాల క్రాంతికుమార్,దేవాలయ కమిటీచైర్మెన్ గుండెబోయిన చిన్న లింగయ్యయాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు బట్టు కోటేశ్వర్‌రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కలకొండ బాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మెన్ ముత్తవరపు రమేష్, దాసరి వీరబాబు, ఏఈ రాము, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నీటిమీద రాతలుగా ప్రభుత్వహామీలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నీటిమీద రాతలుగా మిగిలాయని, కానీ సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి కుటుంబాలే బాగుపడ్డాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని ఇస్తాలపురం, ముక్కుడు దేవులపల్లి, రామన్నగూడెం గ్రామాల్లో హాత్ సే హాత్ జోడయాత్రలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు అయ్యాయన్నారు. రైతు రుణమాఫీ లేదని,డబుల్ బెడ్ రూమ్ ఎవరికి ఇవ్వలేదని, దళితులకు మూడెకరాలు ఒట్టిదైందన్నారు.24 గంటల కరెంటు ఇస్తామని ఇప్పుడు 10 గంటలు కూడా సరఫరా చేయడం లేదన్నారు.పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని, పంటను కొనే నాథుడే లేడన్నారు.కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి,ఇరుగు మధు,వెంకన్న, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-పెద్దవూర

వరంగల్‌లో యూత్ కాంగ్రెస్ నాయకుడు పవన్‌పై బీఆర్ఎస్ నాయకుల దాడికి దిగి గాయపర్చినందుకు నిరసనగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించుటకు యూత్ కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ధర్నా కార్యక్రానికి బయలుదేరుతున్న నాయకులను బుధవారం పెద్దవూర పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు మాట్లాడారు. అరెస్టులతో ధర్నాలు ఆపలేరని ప్రజలే తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిలారి మురళియాదవ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రవి గౌడ్, సలీం సాయికుమార్, తదితరులు ఉన్నారు.



పెద్దవూరలో..

మిర్యాలగూడ : హనుమకొండలో యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడికి పాల్పడిన నేపథ్యంలో బుధవారం పవన్ పై జరిగిన దాడికి నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ధర్నాలు, నిరసన కార్యక్రమం చేపట్టాలని పీసీసీ అధ్యక్షుడు ఎంపీ రేవంత్‌రెడ్డి పిలుపునివ్వడంతో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నేతలను కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో మిర్యాలగూడ పట్టణంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ ఆర్టీఐ జిల్లా చైర్మెన్ కోడి రెక్క ఇంద్ర కుమార్, కౌన్సిలర్ రామకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, అంబటి వెంకటకృష్ణ, శరత్ పోలిశెట్టి అజయ్, తదితరులున్నారు. వేంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుల పట్ల డీసీసీ నేత శంకర్‌నాయక్, ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్‌లు ఖండించారు.

కంటివెలుగు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ బుషిపాక లీలప్రియ నగేష్ కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కిరణ్, ఆప్తోమేట్రిస్ట్ శ్రీనివాసులు, డీఈవో మహేష్, సూపర్వైజర్ శ్రీనివాస్, వెంకటేష్, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు అండాలు, సునీత, లలిత, శోభ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'కేసీఆర్‌కు సీఎంగా ఉండే అర్హత లేదు'

నవతెలంగాణ-పెద్దవూర

బీఆర్ఎస్ బహుజన ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో చేయని కేసీఆర్‌కు ముఖ్యమంత్రిగా ఉండే అర్హత కోల్పోయారని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అడిమల్ల వెంకటేష్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అధికార పార్టీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రయలు ప్రభుత్వ లాంఛనాలతో చేయకుండా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రములో బహుజన ప్రజల మరణాలకేమో గాని ప్రజా ప్రతినిధుల మరణాలకు కూడా విలువలేకుండా పోయిందన్నారు. సాయన్న అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో చేయకుండా కుల వివక్షతో అవమానించిన కేసీఆర్ రాబోయే రోజులలో తగినమూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యాక్షుడు బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ట్రెజరరీ రేపాక నర్సింహ, కుక్కమూడి ముత్యాలు, గుర్రంపోడ్ మండల అధ్యక్షులు కొమ్ము రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలన సాగిస్తున్న కేసీఆర్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అరాచక పాలన సాగిస్తున్నాడని నల్లగొండ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్ విమర్శించారు. వరంగల్ జోడో యాత్రలో యువజన కాంగ్రెస్ నేత పవన్‌పై బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఎదుట సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని వైస్ ఎంపీపీ పరమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో యువజన కాంగ్రెస్ నాయకుడు పవన్‌పై బీఆర్ఎస్ గుండాలు దాడికి పాల్పడడం శోచనియమని అన్నారు. ప్రభుత్వ విధానాలను ఎండగడితే దాడులకు పాల్పడతారా అని ప్రశ్నించారు. ఇలాంటి దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్లపల్లి గౌతం, గిరి, రాజు, కన్నా, ముజ్జు, పుట్ట చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చందంపేట మండలం కేంద్రానికి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరి నాయకులకు ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఏర్పుల గోవిందు, గిరి ,శివ, ముత్యం, శ్రీశైలం, బోడుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలో బుధవారం పలు గ్రామాలలో ఎంపీపీ శ్వేతా రవీందర్‌రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు పొనుగోటి అంజన్ రావు, జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ అన్నెపాక సరిత కిరణ్ కుమార్, సర్పంచ్ బాషిపాక రాములు, ఐసీడీఎస్ పీడీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. శేషు కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



స్వేరో ఫెలోషిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిండి

పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో స్వేరోస్ గత కొన్ని సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేస్తోందని అందులో భాగమే స్వేరో ఫెలోషిప్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వెంకట్ ముదిగొండ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ నుండి పీజీ వరకు ప్రొఫెషనల్ కోర్సుల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఎంపికైన వారికి ల్యాప్ టాప్, నగదు బహుమతులను అందజేస్తారని తెలిపారు. గత సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ఫెలోషిప్ ద్వారా లబ్ది పొందారని పేర్కొన్నారు. ధరఖాస్తు చేయడానికి ఈ నెల 25 చివరి తేదీగా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు స్వేరోస్ వెబ్సైట్‌లో ధరఖాస్తులను డౌన్లోడ్ చేసుకొని మెయిల్ చేయాలని సూచించారు.



ఢిల్లీ ఆలిండియా ఐఎన్టీయూసీ కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైన విశాఖ టీం

నవతెలంగాణ-మాడుగులపల్లి

ఢిల్లి తోల్కటోరా ఇండోర్ స్టేడియంలో ఇరవై రెండు, ఇరవై మూడు తేదీలలో ఏర్పాటు చేసిన ముప్పై మూడవ ప్లీనారి సమావేశానికి మడుగులపల్లి విశాఖ ఇండస్ట్రీస్ టీం హాజరయ్యారు. ఈ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా ఎఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ డాక్టర్ జీ.సంజీవరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నూకపంగా నాగయ్య, జిల్లా నాయకులు అంబటి సోమయ్య, విశాఖ కంపెనీ జనరల్ సెక్రటరీ పోలగాని శ్రీనివాస్ , విక్రమ్ కృష్ణారెడ్డి మిర్యాలగూడ టౌన్ ప్రెసిడెంట్ చాంద్ పాషా ప్పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-చింతపల్లి

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలంగౌడ్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో పెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలొ డాక్టర్ మినా, సూపర్ వైజర్ వెంకటచారి, అమృతము ఏఎన్ఎం మార్తమ్మ, కార్యదర్శి వంశి, మాజీ సర్పంచ్ కుర్మటి బజారు, నాదిరి శ్రీశైలం, ఉప్ప సర్పంచ్ జంగయ్య, వార్డు సభ్యులు అయోధ్య, రాములు, చిలువేరు పార్వతమ్మ, సుకన్య ఆశ వర్కర్లు లక్ష్మమ్మ, సైదమ్మ, యాదమ్మ, గోరేటి యాదమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కవలల దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలో న్యూస్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉన్న కవలలతో పాఠశాల చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి కేక్ కట్ చేయించి కవల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడారు. పాఠశాలలోని కవలలు ఆద్వి-ఆన్వి, ప్రణీతి- ప్రణవ్, కృతిన్ రెడ్డి -కుందన్ రెడ్డి, సాయి భార్గవి-సాయి కీర్తనలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, స్పందన, కవిత, ఫాతిమా, పర్వత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-చింతపల్లి

మన ఊరు-మన బడి పథకంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలో మన ఊరు-మన బడి మొదటి విడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, కుంభం శ్రీశేలం గౌడ్, ఈరటి మల్లేష్,అక్రమ్ యాదవ్,బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నిరంజన్, విజయ్, స్థానిక సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



క్రిష్టారాయినిపల్లి ప్రాజెక్టు పనులను త్వరగతిన పూర్తి చేయాలి

క్రిష్టారాయినిపల్లి ప్రాజెక్టు పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం క్రిష్టారాయినిపల్లి ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రాజెక్టు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, కుంభం శ్రీశేలంగౌడ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-చింతపల్లి

స్వపరిపాలన దినోత్సవ సందర్భంగా చింతపల్లి మండలంలోని కురుమేడు గేట్‌లోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి వారి కర్తవ్యాన్ని నెరవేర్చారని ప్రధాన ఉపాధ్యాయులు జ్యోతి అన్నారు. కలెక్టర్‌గా జెస్సిక, డీఈఓగా వందన, ఎంఈఓ గా హెడ్మాస్టర్ గా చందన, ఉపాధ్యాయులుగా ఆద్య, విగ్నేష్, అభినయ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ఎస్ఎంసీ చైర్మన్ కురుమేటి పెద్దిరాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీపా, చంద్రకుమారి, నరసింహ, వరదాచార్యులు పాల్గొన్నారు.

దళితులపై బీఆర్ఎస్ చిన్న చూపు

నవతెలంగాణ-దామరచర్ల

దళితులను బీఆర్ఎస్ పార్టీ చిన్న చూపు చూస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సదానందం ఆరోపించారు. దామరచర్లలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించకపోవడం ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చన్నారు. దళితులంతా ఒక్కటై బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షుడు విజయ్, శివశరణ్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ సభ్యుల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు పొనుగోటి అంజన్‌రావు బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, భోజనం, ఇతర అవసరాల పట్ల ప్రత్యేక చొరవ కనపరచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతులను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, ఐసీపీఎస్ కమిటీ సభ్యులు రాము, అంగన్వాడి సూపర్వైజర్ యశోద, సీడబ్ల్యూసీ మెంబర్ భాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే భరోసా కార్నర్ సభ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే శక్తి కేంద్రాల ప్రజా గోస-బీజేపీభరోసా కార్నర్ సభ సమావేశమని మాజీ పార్లమెంటు సభ్యులు భూర నరసయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రైల్వే గేట్ ఆవరణలో శక్తి కేంద్ర ఇంచార్జ్ వడ్డేమాను కిషన్ ఆధ్వర్యంలోప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాసు, ఐడియా శ్రీనివాసు, పత్తి రాములు, మల్ల రెడ్డి నరసింహా రెడ్డి, పస్తాం ఆంజనేయులు , పులి పాల్పుల మహేష్, హైలి సందీప్,బండా శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

కృష్ణకు సన్మానం

మండల కేంద్రంలో బుధవారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కమిటీకారి కృష్ణని భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జెట్ట సిద్దులు, ఎలగందుల రమేష్, కళ్లెం రాజు, పంపరి లక్ష్మీనారాయణ,వడ్డేమాన్ కిషన్,ఎలగందుల రమేష్, పడాల శ్రీనివాసు,అమృతం నర్సింహులు, పూల హనుమంతు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



గుండాలలో...

గుండాల : రాష్ట్రంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన కేసీఆర్ ఏమీ పట్టనట్లు ఫార్మ్ హౌస్ లో పడుకుంటున్నాడని బీజేపీ రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ అన్నారు.బుధవారం మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రం ఇంచార్జ్ జక్కుల రామచంద్రు అధ్యక్షతన కార్నర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1200 మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బాగుపడతారనుకుంటే కేసీఆర్ కుటుంబం అన్ని విధాల పదవులతో లాభం పొందాడని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరారీ బీరప్ప,శక్తి కేంద్రం ఇంచార్జి జక్కుల రాంచందర్,బూత్ అధ్యక్షులు గడ్డం దయాకర్,నరేష్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ చొప్పరి పరమేష్,దళిత మోర్చా మండల అధ్యక్షులు చెడే నాగన్న,జిల్లా మహిళా కార్యదర్శి చెడే ఎల్లమ్మ నాయకులు మాజీ మండల మదన్ మోహన్ రెడ్డి,విజయ్ రెడ్డి,వివాకర్ రెడ్డి,రమేష్,నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గద్దె దిగడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ అన్నారు, బుధవారం మండల పరిధిలోని నేమురగోముల గ్రామంలోని సంకురి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బాలరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, బీబీనగర్ మండల అధ్యక్షుడు జంగారెడ్డి, ఇంచార్జి రాజేందర్, వెంపటి సుదర్శన్, డీకొండ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని సోమవారం, దూది వెంకటాపురం శక్తి కేంద్రంలో శీలం పాపిరెడ్డి అధ్యక్షతన ప్రజల గోస- బీజేపీ భరోసా సమావేశం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట నాయకుల వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ,బూత్ అధ్యక్షులు పుప్పాల సతీష్, పుప్పాల నరేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ , దళిత మోర్చా రాష్ట్ర నాయకులు వేముల అశోక్ , నియోజవర్గ నాయకులు శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ప్రజాగోష బీజేపీ భరోసా యాత్రలో భాగంగా బుధవారం పట్టణంలో వివిధ శక్తి కేంద్రాలలో తాతనగర్, భువనగిరి గంజ్, ఆర్ బి నగర్ లో సమావేశం నిర్వహించారు. ఈ పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ర నర్సింగరావు జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ నీలం రమేష్ భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి బద్దం బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కోతులు, కుక్కల నుండి రక్షించండి

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపల్ కేంద్రంలో ప్రజలకు కుక్కల, కోతుల బారి నుండి రక్షణ కల్పించాలని వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అతహర్ మాట్లాడుతూపట్టణకేంద్రంలోలో కోతులు, కుక్కల బాధ తీర్చాలని గతం లో కూడా మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చామని, అయినా వాటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కరుణం పద్మ,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయి నివాస్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు వాహేద్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆమెర్, మైనారిటీ కార్యదర్శి సోహైల్, యూత్ కార్యదర్శి రాకేష్, నాయకులు శ్రవణ్,నర్సింహా పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా బుధవారం దేవరకొండ పోలీసులు అరెస్టు చేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం హనుమకొండలో యువజన కాంగ్రెస్ నేత తోట పవన్ పై బి ఆర్ఎస్ పార్టీ గుండాల అత్యాయత్నాన్ని ఖండిస్తూ, జిల్లా ఎస్పీ కార్యాలను ముట్టడికి వెళ్తున్న నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుర్ర రామ్సింగ్ నాయక్, కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఉమెన్ కాసిం, సుజిత్‌యాదవ్, లక్పతినాయక్, కుమార్, పాండు ,ప్రవీణ్, సన్నీ, కార్తిక్, సాగర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇటు కోతులు...అటు కుక్కలు..పక్కన కొండెంగలు

- గ్రామాల్లో గుంపులుగా సంచారం
- పంట పొలాలు నాశనం
- మనుషులపై కోతులు ,కుక్కలు దాడి



నవతెలంగాణ -ఆలేరు రూరల్

గ్రామాలలో ఒకవైపు కుక్కలు మరొకవైపు కోతులు అక్కడక్కడ కొండగలు స్వైర విహారం చేస్తున్నాయి ప్రయాణికులు రోడ్డు వెంబడి వెళ్లాలంటే వానరులు దండుగా ఏర్పడి ఒక్కసారిగా వాహనంపై దూకుతుంది దానితో వాహరదారుడు గజగజ వణుకుతూ బండి వదిలి పెట్టడంతో కిందపడి కాళ్లు చేతులు విరుగుతున్నాయి. ఒంటరిగా కాకుండా గుంపులు గుంపులుగా ఉండి నడుచుకుంటూ వెళ్లే వాళ్లని బండి మీద వెళ్లే వాళ్లని గాయాల పాలు చేస్తున్నాయి. పంటలు వేసినట్లయితే కోతులు గుంపులు గుంపులుగా ఎగబడి కూరగాయల తోటలు నాశనం చేస్తున్నాయి .పత్తి పంట వరి పంట పనికి రాకుండా చేస్తున్నాయి.ఇండ్లమీద ఎగిరి ఇంటి పైకప్పులు కూల్చేస్తున్నాయి. మండలంలోని కొలనుపాక ,రాఘవాపురం,పటేల్ గుడం,మందనపల్లి, శారజిపేట,టంగుటూరు, తూర్పు గుడం, కొల్లూరు, మంతపురి,శర్బన పురం,గోలనుకొండ, గ్రామాలలో కోతులు, కుక్కలు, కొండెంగలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి.

కంటిమీద కునుకు లేదు.

మండలంలోని శర్బనాపురం, తూర్పు గూడెం గ్రామాలలో కోతులు కొండెంగ ల బెడద కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్రామాలకు రోడ్డుకు ఇరు ప్రక్కల నర్సరీ చెట్లు ఏపుగా పెరగడంతో రాత్రి వేళలో ఆ చెట్ల పైన నిద్రపోయి ఉదయం లేవగానే ఇండ్లలో చొరబడి ఇంట్లో పైపెక్కు లు ధ్వంసం చేయడమే కాకుండా వండిన వంటలను ఎత్తుకెళు తున్నాయి. ఏమైనా పప్పు పండ్లు ఉంటే వాటిని కూడా తీసుకెళ్తున్నాయి .ఏ ఒక్క డబ్బా మాత్రం విడిచి పెట్టడం లేదు. వాటిని వెళ్లకూడదామని ప్రయత్నిస్తే కోతులు కొండెంగలు ముక్కుమ్మడిగా దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇటీవల వాహనంపై వెళ్తున్న ఒక అతనిపై దాడి చేస్తే వారు వాహనం మీద నుండి కింద పడి గాయాల పాలయ్యాయి. అటవీశాఖ అధికారులు కోతులను పట్టుకుని దూర ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలిపెట్లాని కోరుతున్నారు.

మహిళలపై కొండెంగల దాడులు

తూర్పు గూడెం గ్రామంలో ఇటీవల గ్రామ మహిళలపై కొండెంగ దాడిచేసి గాయ పర్చుతోంది. ఉదయం లేవగానే మహిళలు ఇంటి ముంగట ఉడుస్తున్న క్రమంలో ఒక్కసారిగా దాడి చేసి ఏడుగురి మహిళలను గాయపరిచింది. దీంతో గ్రామంలో ఉన్న మహిళలు అంతా ఫారెస్ట్ అధికారులకు ఫోన్ చేయగా వారం రోజుల తర్వాత ఆ కొండెంగను బంధించి అడవిలో వదిలిపెట్టారు.

దినానికి కుక్క కాటు..

1000 మంది ఉన్న జనాభా ఊర్లో కనీసం వందల కుక్కలు ఉన్నాయి. శర్బానాపురం, కొల్లూరు, తూర్పు గూడెం ,గొలనుకొండ, మంతపురి గ్రామాలలో కుక్కలు విచ్చలవిడిగా ఉన్నాయి. గ్రామంలో వీధి వీధి తిరుగుతూ గొర్రెలను, కోళ్లను తింటున్నాయి. వాహనదారులను వెంబడిస్తూ గాయపరుస్తున్నాయి. ప్రజల రక్ష నను దృష్టిలో పెట్టుకొని కుక్కలను చంపే ఉన్నత అధికారులను అనుమతించాలని సర్పంచులు కోరుతున్నారు. కుక్కల దాడుల వల్ల ఆసుపత్రుల పాలవుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కోతుల నుండి కాపాడండి

సైదాపురం మల్లయ్య



వ్యవసాయం పనిచేయడానికి బాయి దగ్గరికి వెళ్లాను శుక్రవారం ఉదయం 50 కోతులు గుంపులుగా వచ్చి నాపై దాడి చేశాయి కాళ్లు చేతులు వీపుల మీద గాయాలయ్యాయి గమనించిన స్థానికులు కట్టలతో వెంబడించారు అప్పుడు నన్ను విడిచిపెట్టాయి ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాను సూదులు గోలీలు తీసుకున్నాను మళ్లీ రెండు రోజులకు రమ్మని డాక్టర్ చెప్పారు.



చైతన్య ఈటెక్నో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

భువనగిరిరూరల్ : ప్రభుత్వం రద్దు చేసిన పేర్లతో చలామణి అవుతున్న చైతన్య ఈటెక్నో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం డీఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ , నగర కార్యదర్శి నల్లవెల్లి శివ, ఎస్ ఎఫ్ డి జిల్లా కో కన్వీనర్ ఆమీలు కార్తిక్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంజయ్, ఉదయ్ పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన డాక్టర్ స్వప్న

భువనగిరిరూరల్ :భువనగిరి మండలం తుక్కపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర పరిశీలకురాలు బుధవారం డాక్టర్ స్వప్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహణ క్యాంపు పనితీరును పరిశీలించారు. అందత్వ నివారణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, సురేష్ , సాయి ప్రసన్న, సుగుణ, సబితా , ఆశ కార్యకర్తలు పుష్ప, పద్మ, మంగమ్మ, లూథియా, రామతార పాల్గొన్నారు.



మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-చింతపల్లి

మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం పీకే మల్లెపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కులాలకు మతాలకు అతీతంగా హజ్రత్ అబ్బాస్ దర్గాలో ప్రార్ధనలు చేయడం చాలా సంతోషకరమని, గత 50, 60 సంవత్సరాల నుండి దర్గాలో ముస్తావలి ప్రత్యేక ప్రార్ధన చేసుకుంటూ వచ్చిన జనాలకు ఒక ఆదరణ కర్తగా ఉన్నారన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్లను, ఎంపీటీసీలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపీడి కిష్టారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, కుంభం శ్రీశేలంగౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, దర్గా కమిటీ చైర్మెన్ కేవీ.రమేష్ రాజు, దర్గా ముస్తావలి మహ్మాద్ చాంద్ పాషా, కమిటీ సభ్యులు సయ్యద్ భాష, యూసుఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



నట్టల నివారణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

●ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గొర్రెలు, మేకలలో నట్టల నివారణ కోసం ఉచిత నటన నివారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని కొండ్లాయి గ్రామంలో బుధవారం ఉచిత నట్టల నివారణ పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో నిర్వహించే ఉచిత నివారణ కార్యక్రమాన్ని గొర్రెల, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి ఆంగోతు రవికుమార్, ఆ గ్రామ ఉపసర్పంచ్ చింత సుధాకర్, చిన్న నారాయణపురం సర్పంచ్ కొత్త నరసింహ, గొర్రెల, మేకల సహకార సంఘం అధ్యక్షులు దాసరి భూపాల్, సిబ్బంది సుజాత, రమేష్, అంజి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-డిండి

నల్లగొండ ఎస్పీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా నల్లగొండ వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మూడావత్ భీముడునాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు వరంగల్ పట్టణంలో యువజన కాంగ్రెస్ నాయకులు తోట పవన్ పైన బిఆర్ఎస్ పార్టీ గుండాలు హత్యయత్నం చేసి తీవ్రంగా గాయపర్చడాన్ని ఖండిస్తున్నామన్నారు. నల్లగొండ ఎస్పీ కార్యాలయం ముట్టడి చేయడానికి వెళ్తుండగా కాంగ్రెస్ నాయకులను డిండి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందన్నారు. అరెస్ట్ అయినా వారిలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడవత్ మల్లేష్ నాయక్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, మూడవత్ సతీష్ నాయక్, బల్మూరి సాయిబాబు, మూడవత్ జైపాల్, వేముల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

●ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

యువత ఏదో ఒక స్వయం ఉపాధిని ఎంచుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్లీ రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీపడుతూ మరో ప్రక్క వృధాగా ఉండకుండా ఏదో ఒకస్వయం ఉపాధిని ఎంచుకోవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కే.సాని లింగారెడ్డి, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దసురు నాయక్, బీఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, ఎంపీటీసీలు తిరుపతమ్మ కాశయ్య, అబ్బన బోయిన శ్రీనివాస్ యాదవ్, తులసీరామ్, నిర్వాకులు హరికృష్ణ, సంతోష్, శ్యాంసుందర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని చలకుర్తి క్యాంపులో ఉన్న జవహర్ నవోదయ పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖాధి కారి బొల్లారం భిక్షపతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నేతృత్వంలో పర్యటించి విద్య, వైద్య, ఆరోగ్య సౌకర్యాలతో పాటు గ్రంథాలయం, ప్రయోగశాలను భవన సముదాయాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా విషయక పురోభివృద్ధిపై ఆరా తీశారు. విద్యాలయంలోని సదుపాయాలను మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యాలయ నిర్వహణ, పాలనాపరమైన పలు అంశాలపై ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌తో ఆయన చర్చించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రులతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చలకుర్తిలో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించి విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి లావురి బాలు నాయక్, ప్రధానోపాధ్యాయులు జార్జ్ ఉన్నారు.

అపరిశుభ్రంగా మంచినీటి ట్యాంక్



నవతెలంగాణ - చండూర్

స్థానిక జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో మంచినీరు ట్యాంక్, అపరిశుభ్రంగా తయారైంది. ట్యాంకు చుట్టూ మురుగు నీరు చేరి పందులు, కుక్కలు, దోమలు, సైరా విహారం చేస్తున్నాయి. మరికొందరు మూత్ర విసర్జన కూడా చేస్తున్నారు. ట్యాంక్ చుట్టూ నాచు చేరి మంచినీరు ట్యాంకు అస్తవ్యస్తంగా తయారైంది. దీన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని విద్యార్థులు వాపోతున్నారు. ఈ స్కూల్లో వెయ్యి మంది పైగా విద్యార్థి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మధ్యాహ్నం భోజన సమయంలో భోజనం చేసి విద్యార్థులు ఆ నీరునే తాగాల్సి ఉంది. నాచు, చుట్టూ మడుగుల ఏర్పడిన ట్యాంకును కలుషితంగా వస్తున్న నీటిని చూసి తాగాలంటే విద్యార్థులు జంకుతున్నారు. స్కూల్ సిబ్బందికి, ప్రధానోపాధ్యాయులకు చెప్పినా పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి ఇప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని విద్యార్థులు కోరుతున్నారు.

మంచినీరు ట్యాంకును శుభ్రం చేయాలి

మామిడి రాజు (బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం చండూరు , గట్టుపల మండల యూత్ అధ్యక్షుడు)



స్థానిక జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో అపరిశుభ్రంగా ఉన్న మంచి నీరు ట్యాంక్ ను శుభ్రం చేయాలి. రెండు నెలలకు ఒకసారి బ్లీచింగ్ పౌడర్ చల్లి ఎప్పటికప్పుడు శుభ్రం చేసి కడగాలి. ఉపాధ్యాయ సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదు. విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్నారు.

వాటర్ ట్యాంకును శుభ్రం చేపిస్తా

కరుణాకర్‌రెడ్డి (జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు)



అపరిశుభ్రంగా ఉన్న ట్యాంకును శుభ్రం చేపిస్తా, ట్యాంకుకు ఉన్న నల్లాలను ఎవరో పగలగొట్టారు. దానివల్ల చుట్టూ మడుగుగా ఏర్పడింది. వెంటనే శుభ్రం చేపిస్తా. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయిస్తాను.

బిల్డర్ మహ్మద్ బసిరుద్దీన్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భాగ్యనగర్ కాలనీ వాసులకు అన్ని వసతులతో కూడిన ప్లాట్లు విక్రయించి ఏడు సంవత్సరాల తర్వాత పక్క వెంచర్‌కు దారి ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తున్న బిల్డర్ మహ్మద్ బసిరుద్దీన్ పై చర్యలు తీసుకోవాలంటూ భాగ్యనగర్ కాలనీ ఎల్బర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పట్టణంలోని తొమ్మిదవ వార్డు భాగ్యనగర్ కాలనీ బిల్డర్ రియల్ ఎస్టేట్ ఓనర్ దాదాపు 150 మందికి ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఏడు సంవత్సరాల తర్వాత పక్క రైతుల నుండి కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి నూతన వెంచర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ వెంచర్‌కు వేరే సైడ్ నుండి రోడ్డు ఉన్న బిల్డర్ ఆ వెంచర్‌తో పార్ట్నర్ పెట్టుకొని ఈ వెంచర్ నుండి దారి తీయాలంటూ ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. కానీ ప్రస్తుతం పక్క వెంచర్ చేసిన దూదిపాల వెంకటరెడ్డి రైతులను పక్కదారి పట్టిస్తూ రైతులకు ఎలాంటి వ్యవసాయ భూమి లేకున్నా కోర్టులో పిటిషన్ వేయించారని పేర్కొన్నారు. గవర్నమెంట్ జాబ్ చేస్తూ సెక్యూరిటీ కోసం బ్యాంక్ లోన్ల మీద ఆధారపడిన మాకు హౌసింగ్‌లోన్ బిల్డర్ బసిరుద్దీన్ ఇప్పించడం జరిగిందన్నారు. ఉద్యోగస్తులమైన మాకు ప్రహరీ గోడ అద్దు నుండి ఎలాంటి వారు కాలనీకి ఎంటర్ మాకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ రమణాచారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు చిలకమర్రి శ్రావణ్ కుమారాచార్యులు, అధ్యక్షులు చింతల నాగయ్య గౌడ్, కార్యదర్శి ఐతగోని నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షులు పాతూరి దేవరాజ్, కోశాధికారి చిన్ను వెంకటరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

'మాణిక్‌రెడ్డి గెలుపు ఉపాధ్యాయులకు మలుపు'

నవతెలంగాణ-మర్రిగూడ



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న మాణిక్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయులకు మలుపు అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ, యరగండ్లపల్లి, తిరగండ్లపల్లి, కుదభక్షపల్లి, దామెర భీమనపల్లి, మర్రిగూడ ఆదర్శ పాఠశాల, శివన్నగూడ, నామాపురం పాఠశాలలను ఎన్నికల ప్రచారంలో భాగంగా సందర్శించి మాట్లాడారు. 35 సంవత్సరాలు తన సుదీర్ఘమైన సర్వీస్‌లో ఉపాధ్యాయుల సమస్యలపై పాపన్న మాణిక్ రెడ్డి అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ప్రశ్నించే గొంతుకగా మాణిక్ రెడ్డిని ఉపాధ్యాయులంతా ఏకమై తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమాల వెంకటేశం, జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మండల యూటీఎఫ్ అధ్యక్షులు పీ.పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్‌రావు, స్వప్న, దీవంత, ఘట్టుప్పల్ మండల అధ్యక్షులు పురుషోత్తం రాజు, తిప్పర్తి మండల అధ్యక్షులు రమణ, ప్రధానోపాధ్యాయులు కె. భిక్ష మయ్య, పి.లింగయ్య , సుధాకర్,బి. శ్రీనివాస్, శారద,ధనలక్ష్మి, శంకర్,రమణ, ఎస్.ఓ వాసవి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని జీపీలలో పనులు గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని కలెక్టర్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందినితో కలిసి ఏపీఓలతో సమావేశం నిర్వహించారు. లేబర్‌జి డిమాండ్ కనుగుణంగా ఉపాధి హామీ కింద పనులు గుర్తించాలన్నారు. పనులు తక్కువ జరిగిన గ్రామాలలో ఎంపీడీఓలు, ఏపీఓలు, ఈసీలు సమావేశాలు జరిపి అవగాహన కలిగించాలని తెలిపారు. వాచ్ అండ్ వార్డ్‌తో పాటు 257 రూపాయలు వచ్చేలా పనిపై అవగాహన కలిగించాలని ఆదేశించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ ఐటిఐ అనుముల యందు ప్రయివేట్‌గా చదువుకోవాలనుకునే అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు అనుముల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ బీ. అండాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత దరఖాస్తు ఫారాలు హైదరాబాద్లోని మల్లెపల్లి ఐటిఐ ఆర్డిడి కార్యాలయంలో లభిస్తాయని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9505275170 ను సంప్రదించాలని తెలిపారు.



రాజ్యాధికారం కోసం పాదయాత్ర

●డాక్టర్ విశారదన్ మహరాజ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అగ్రవర్ణాల నుంచి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించుకోవడం కోసం పదివేల కిలోమీటర్ల స్వరాజ పాదయాత్రను నిర్ణయించుకున్నట్లు దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపకులు డాక్టర్ వీ.శారదన్ మహరాజ్ పేర్కొన్నారు. పదివేల కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా మంగళవారం రాత్రి నార్కట్‌పల్లి పట్టణానికి పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాదిగా అగ్రవర్ణాలు రాజ్యాధికారాన్ని చెలాయిస్తున్నాయని పేర్కొన్నారు. దేశ జనాభాలో అత్యంత తక్కువగా ఉన్న కొద్దిమంది అగ్రవర్ణాల వర్గానికి అధికారం ఉండడం వల్ల బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడం లేదని, వారి నుంచి రాజ్యాధికారాన్ని లాక్కొని బడుగు బలహీన వర్గాలకు అందించడమే తమ పాదయాత్ర లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, స్థానిక నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-చండూరు

హైదరాబాదులోని అంబర్ పేటలో వీది కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయిన నాలుగేళ్ల బాలుడు ప్రదీప్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అమ్మ ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్ పర్సన్ బరిగెల ఉమా బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని తెలిపారు. ఇళ్ల నుంచి ప్రజలు బయటకు వెళ్లాలంటే భయాందోళన గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కుక్కలను కట్టడి చేసే చర్యలు చేపట్టాలని కోరారు.